జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక :244 | పేజీలు 8 | వెల : 5 | గురువారం 22 మే 2025

జాతీయ దినపత్రిక
ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
వాస్తవాల్లే వార్తలుగా వ్రాసే సత్తా ఉన్న దినపత్రిక

CELEBRATING 9 Years ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...
9వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉదయం దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.
వాస్తవాలే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.
పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....
మీ... ఉదయం దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| మల్టీకలర్ | బ్లాక్ & వైట్ పేజీ |
|---|---|
| బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజీ : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/- | ఇన్నర్ పేజీ : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/- | ఫ్రంట్ పేజీ : 30,000/- |

ప్రకటనదారులకు విజ్ఞప్తి...
గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉదయం తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.




## తిరుపతి గంగమ్మ జాతర

### సతీమణి భువనేశ్వరితో కలసి సారె సమర్పణ

చిత్తూరు: సీఎం చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించారు. సతీమణి నారా భువనేశ్వరితో కలిసి ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో ఆయన పాల్గొన్నారు. సీఎం దంపతులకు వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారి విశ్వరూప దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు దంపతులు సారె సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రానికి మంచి జరగాలని సీఎం ప్రార్థించారు. మరోవైపు అమ్మవారి విశ్వరూప దర్శనం కోసం భక్తులు భారీగా తరలివచ్చారు. ఏడాదికి ఒకసారి మాత్రమే ఈ దర్శనం కల్పిస్తారు. దీంతో పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఎం రాకతో పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.


2లో..

## తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘడ్

మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ
అగ్రనేత,పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు హతం
ధృవీకరించిన హోంమంత్రి అమిత్ షా
వచ్చే మార్చి కల్లా మావోయిస్టుల అంతం చేస్తాం
గణపతి తరవాత బాధ్యతలో చేపట్టిన నంబాల
కోటిన్నర రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారుల వెల్లడి

'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం అంటూ అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు.

## ఎపికి ఆరు కుంకీ ఏనుగుల అప్పగింత

డిప్యూటి సిఎం పవన్ సమక్షంలో అప్పగింత కార్యక్రమం
పంటపొలాలను,.రైతులను కాపాడడమే లక్ష్యమన్న పవన్


2లో..



## కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

కెసిఆర్‌కు నోటీసుల వెనక రెండు పార్టీల కుట్ర
ఎన్ని నోటీసులు ఇచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటాం
కెసిఆర్‌కు నోటీసులపై కెటిఆర్ విమర్శలు

2లో..

## హత్యకు గురైన కార్యకర్తల కుటుంబాలకు అండ

ఆర్థికంగా ఆదుకుంటామని లోకేశ్ వెల్లడి
వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి పరామర్శ

అమరావతి: వైకాపా హయాంలో హత్యకు గురైన కార్యకర్తలను ఆదుకుంటామని మంత్రి లోకేశ్ ప్రకటించారు. గత పాలనలో టిడిపి కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో
రొంపిచర్ల మండల తెదేపా అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేశ్‌ను కలిశారు. బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని లోకేశ్ భరోసా ఇచ్చారు. కార్యకర్తల బాధ్యత తీసుకుంటూ, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. హత్య ఘటన పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్య పరిస్థితిపై లోకేశ్ వాకబు చేశారు. హత్యకేసులో నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్నారని, కేసు పూర్తి స్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు కోరారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గృహనిర్మాణం బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో పాటు, తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి దృష్టికి తెచ్చారు.



## జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలి

పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం


2లో..

## రెండ్రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

ఈదురు గాలులతో కూడా వానలు పడే ఛాన్స్
అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణశాఖ


2లో..



## భద్రతా బలగాలను అభినందించిన ప్రధాని

### ఎక్స్ వేదికగా నంబాల హతంపై స్పందన

**న్యూఢిల్లీ:** ఛత్తీస్‌గఢ్ లోని నారాయణపూర్ జిల్లాలో బుధవారం ఉదయం జరిగిన ఎదురుకాల్పుల్లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ ఎన్‌కౌంటర్‌పై ప్రధాని నరేంద్రమోదీ తాజాగా ఎక్స్ వేదికగా స్పందించారు. ఆపరేషన్‌లో పాల్గొన్న భద్రతా బలగాలను ప్రశంసించారు. 'మీ అద్భుత విజయాన్ని చూసి గర్విస్తున్నా. మావోయిజం ముప్పును నిర్మూలించి.. ప్రజలకు శాంతి, పురోగతితో కూడిన జీవితాన్ని అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని పేర్కొన్నారు. ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందినట్లు ఎక్స్ వేదికగా అమిత్ షా వెల్లడించిన సంగతి తెలిసిందే. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని రాసుకొచ్చారు.
మాఢ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం రావడంతో భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఆపరేషన్‌లో బీజాపూర్, నారాయణపూర్, దంతెవాడ డీఆర్జీ బలగాలు పాల్గొన్నాయి. ఇటీవల ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కరేగుట్ట పర్వతాల్లో 24 రోజులపాటు జరిగిన ఆపరేషన్‌లో 31 మంది మావోయిస్టులు మరణించిన సంగతి తెలిసిందే. వీరిలో 16 మంది మహిళలు ఉన్నారు.

# జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ దాఖలు చేయాలి

## పిటిషన్ తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం

న్యూఢిల్లీ: అక్రమ నోట్ల కట్టలు వెలుగుచూసిన కేసులో హైకోర్టు జడ్జి యశ్వంత్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు బుధవారం తోసిపుచ్చింది. జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ దాఖలుకు నిరాకరించింది. జస్టిస్ వర్మ ప్రతిస్పందనతో పాటు మాజీ సిజెఐ రాష్ట్రపతి, ప్రధానులకు రాసిన లేఖలు, అంతర్గత విచారణ కమిటీ నివేదిక, మే 8న సుప్రీంకోర్టు విడుదల చేసిన పత్రికా ప్రకటనను పరిశీలించినట్లు జస్టిస్ అభరు ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. మాండమస్ రిట్ కోరే ముందు, పిటిషనర్ తగిన అధికారుల ముందు ప్రాతినిధ్యం దాఖలు చేయడం ద్వారా తమ ఫిర్యాదును పరిష్కరించుకోవాలని ధర్మాసనం పేర్కొంది. ఈ రిట్ పిటిషన్‌ను స్వీకరించేందుకు తాము నిరాకరిస్తున్నామని, ఈ దశలో ఇతర విజ్ఞప్తులను పరిశీలించాల్సిన అవసరం లేదని ధర్మాసనం తెలిపింది. జస్టిస్ వర్మపై అంతర్గత విచారణ కమిటీ అభియోగం మోపిన తర్వాత మాజీ సిజెఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆయనను రాజీనామా చేయాల్సిందిగా ఆదేశించారు. అయితే రాజీనామా చేసేందుకు జస్టిస్ వర్మ నిరాకరించారు. దీంతో జస్టిస్ సంజీవ్ ఖన్నా రాష్ట్రపతి, ప్రధాని మోడీలకు లేఖ రాసిన సంగతి తెలిసిందే. జస్టిస్ వర్మపైప వచ్చిన ఆరోపణలు వాస్తవమని అంతర్గత కమిటీ తేల్చిందని, వెంటనే క్రిమినల్ చర్యలు చేపట్టాలంటూ న్యాయవాది మాథ్యూస్ నెడుంపారా, మరో ముగ్గురు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అంతర్గత విచారణతో న్యాయపరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోవచ్చని, అయితే చట్టాల ప్రకారం.. క్రిమినల్ దర్యాప్తుకు ప్రత్యామ్నాయం కాదని పిటిషన్‌లో వారు లేవనెత్తారు. అంతర్గత విచారణను సవాలు చేస్తూ, అధికారిక పోలీస్ దర్యాప్తు చేయాలని డిమాండ్ చేస్తూ మార్చిలో ఈ పిటిషనర్లే సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# తుపాకులతో గర్జించిన ఛత్తీస్‌ఘఢ్



బీజాపూర్: ఛత్తీస్‌గఢ్ మరోసారి తుపాకీ మోతతో దద్దరిల్లింది. మావోయిస్తులకు భారీ దెబ్బ పడింది. ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత సహా మొత్తం 27మంది హతమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ.1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. 'నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం అంటూ అమిత్ షా పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజానికి వ్యతిరేకంగా కొనసాగిస్తున్న మూడు దశాబ్దాల పోరులో ప్రధాన కార్యదర్శి స్థాయి కలిగిన నేత మృతి చెందడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో భద్రతా దళాలకు అభినందనలు తెలిపారు. ఆపరేషన్ బ్లాక్ ఫారెస్టు పూర్తయిన తర్వాత ఛత్తీస్‌గఢ్, తెలంగాణ, మహారాష్ట్రలలో 54మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు. 84మంది లొంగిపోయారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ సర్కార్ దృఢ సంకల్పంతో ఉంది' అని అమిత్ షా ఎక్స్‌లో పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావును బసవరాజు, క్రిష్ణ, వినయ్, గంగన్న, బసవర రాజు, ప్రకాష్, బీఆర్, ఉమేష్, రాజు, విజయ్, కేశవ్, దారపు నరసింహారెడ్డి, నరసింహ అని మారు పేర్లతో కూడా పిలిచేవారు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామంలో 1955లో కేశవరావు జన్మించారు. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు.కేశవరావు ప్రాథమిక విద్య స్వగ్రామంలోనే సాగింది. తాతగారి ఊరు అయిన టెక్కలి మండలం తలగాంలో హైస్కూల్ విద్య, టెక్కలి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదివిన ఆయన.. డిగ్రీ రెండో సంవత్సరం చదువుతుండగా వరంగల్‌లో బీటెక్ రావడంతో అక్కడికి వెళ్లి జాయిన్ అయ్యారు. వరంగల్‌లోని రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) బీటెక్ చదువుతుండగానే రాడికల్ విద్యార్థి సంఘం వైపు అడుగులు వేశారు. 1984లో ఎంటెక్ చదువుతున్నప్పుడు సీపీఐ(ఎంఎల్) పీపుల్స్‌వార్ గ్రూపు సిద్దాంతాలు, భావజాలం పట్ల ఆకర్షితులయ్యారు. ఎంటెక్ చదువుకు మధ్యలోనే స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరారు. అప్పటి నుంచి 43

ఏళ్లుగా అజ్ఞాతంలోనే ఉన్నారు. నక్సల్‌బరి ఉద్యమంలో చేరాక స్వగ్రామానికి ఎప్పుడూ రాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. మిలటరీ దాడుల వ్యూహకర్తగా నంబాల కేశవరావుకు పేరుంది. మిలిటరీ ఆపరేషన్లలో సిద్ధహస్తులు. మిలటరీ వ్యూహాల రూపకల్పన, అమలు, ఆయుధాల వ్యాపారులతో సత్సంబంధాలు నెరపడం ఆయన ప్రత్యేకతలు. దశాబ్దకాలం పాటు కేంద్ర మిలటరీ కమిషన్ కార్యదర్శిగా పనిచేశారు. గణపతి తర్వాత పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. గణపతితో పోల్చితే పార్టీ సిద్దాంతాల అమల్లో మరింత కఠినంగా వ్యవహరించేవారు. దూకుడు స్వభావం కలిగిన కేశవరావు.. ప్రతిఘటన ద్వారానే లక్ష్యం సిద్ధిస్తుందని బలంగా నమ్మే స్వభావమని ఓ పోలీసు అధికారి తెలిపారు. అలిపిరిలో చంద్రబాబుపై జరిగిన క్లెమోర్ మైన్స్ దాడిలో ప్రధాన సూత్రధారి నంబల కేశవరావు. ముఖ్యంగా 2010 ఏప్రిల్లో ఛత్తీస్‌గఢ్‌లోని చింతల్నార్ ఘటనలో వ్యూహం ఆయనదే. గస్తీకి వెళ్లి తిరిగివస్తున్న సీఆర్పీఎఫ్ జవాన్లు రెండు కొండల మధ్యకు వచ్చాక మావోలు అకస్మాత్తుగా విరుచుకుపడ్డారు. జవాన్లు పారిపోయే అవకాశం కూడా దక్కలేదు. ఈ ఘటనలో 74 మంది జవాన్లు

చనిపోయారు. 2013లో సల్వాజుడుం వ్యవస్థాపకుడు మహేంద్రకర్మపై దాడి వ్యూహం కూడా కేశవరావుదే. ఈ ఘటనలో మహేంద్రకర్మతోపాటు మరో 27 మంది మరణించారు.

# రెండ్రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

విశాఖపట్టణం/హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురుస్తున్నాయి. రానున్న ఐదు రోజుల పాటు కూడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. కోస్తా పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న ద్రోణి మరో 12 గంటల్లో అల్పపీడనంగా మారే అవకాశం ఉందని, 36 గంటల్లో అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని అంటున్నారు. రెండ్రోజులు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, మరో ఐదు రోజుల పాటు కూడా ఈదురుగాలులతో కూడా వర్షాలు పడనున్నాయని అధికారులు తెలిపారు. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో పలు జిల్లాలో వర్షం పడే అవకాశం ఉందంటున్నారు. పశ్చిమ, తూర్పు జిలాలకు భారీ వర్షాలు పడతాయని తెలిపారు. అటు తెలంగాణలోనూ పలు రాష్ట్రాల్లో కుండపోత వర్షాలు పడనున్నాయని వాతావరణ శాఖ తెలిపింది. 15 జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని అధికారులు వెల్లడించారు. హైదరాబాద్, నిజామాబాదు, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్‌నగర్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ, గద్వాల్, నగర్ కర్నూల్, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌బాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భారీ వర్షాలు కురవనున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ద్రోణి ప్రభావంతో తెలంగాణ రాగల ఐదురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉత్తర కర్నాటక-గోవా తీరాల వెంబడి తూర్పు మధ్య అరేబియా సముద్రంపైనున్న ఉపరితల ఆవర్తం నుంచి కోస్తాంధ్ర వరకు ద్రోణి సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల వరకు విస్తరించి ఉందని.. ఆంధ్రప్రదేశ్ మధ్య ప్రాంతాలు, పరిసరాలను ఆనుకొని ఉన్న దక్షిణ తెలంగాణపై ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల విస్తరించి ఉందని వాతావరణశాఖ పేర్కొంది. ఈ క్రమంలో నిజామాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. భూపాలపల్లి, ములుగు, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40-50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని చెప్పింది.

గురువారం కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలుపడుతాయని తెలిపింది. కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్,

వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పింది. అలాగే, శుక్ర, శని, ఆదివారాల్లోనూ హైదరాబాద్ సహా ఉత్తర, దక్షిణ తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వానలు పడుతాయని వాతావరణశాఖ వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ని జారీ చేసింది

# ఎపికి ఆరు కుంకీ ఏనుగుల అప్పగింత




**బెంగళూరు:** కర్నాటక నుంచి కుంకీ ఏనుగులు వచ్చాయి. ఏపీకి ఆరు కుంకీ ఏనుగులను కర్ణాటక ప్రభుత్వం అప్పగించింది. బెంగళూరులోని విధానసౌధలో కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. కుంకీ ఏనుగుల అప్పగింత, వాటి సంరక్షణకు సంబంధించిన డాక్యుమెంట్లను పవన్‌కు సిద్ధరామయ్య అందజేశారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ కుంకీ ఏనుగులు ఇచ్చిన కర్ణాటక ప్రభుత్వానికి, సీఎం సిద్ధరామయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. ఎలాంటి సాయం అడిగినా కర్ణాటక ప్రభుత్వం ముందుకొస్తోందన్నారు. ఏపీ, కర్ణాటక మధ్య సహకారం ఇలాగే కొనసాగాలని పవన్ ఆకాంక్షించారు. కుంకీ ఏనుగుల సంరక్షణకు ప్రత్యేక కేంద్రం

ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీ, కర్ణాటక మధ్య 9 ఒప్పందాలు కుదుర్చుకున్నామన్నారు. పంటపొలాల్ని నాశనం చేస్తున్న అడవి ఏనుగులను నియంత్రించేందుకు కుంకీ ఏనుగులను రంగంలోకి దించుతారు.

కుంకీలు పూర్తి స్థాయిలో శిక్షణ పొందిన ఏనుగులు. ఎక్కడైనా ఏనుగుల గుంపు దాడికి దిగినప్పుడు కుంకీలను రంగంలోకి దింపుతారు. ఏనుగులను తరిమికొట్టడంలో ఇవి కీలక భూమిక పోషిస్తాయి. కొన్నిసార్లు గాయపడిన లేదా చిక్కుకున్న అడవి ఏనుగును రక్షించడానికీ వీటిని ఉపయోగిస్తారు. సాధారణంగా కుంకీ ఏనుగులుగా మగవాటినే ఎంపిక చేసుకుంటారు. ఎందుకంటే ఇవి మాత్రమే ఒంటరిగా సంచరిస్తుంటాయి. వీటిని బంధించి కొన్ని నెలల పాటు శిక్షణ ఇస్తారు. తర్వాత ఆపరేషన్ల కోసం వాడుతుంటారు. ఏనుగుల గుంపును అడవిలోకి తిరిగి పంపించేంత వరకు ఇవి విశ్రమించవు. కొన్నిసార్లు పంట పొలాలపైకి వచ్చిన ఏనుగులతో ఇవి తలపడాల్సి ఉంటుంది కూడా. అందుకే పోరాడడంలోనూ వీటికి ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

ఏజెన్సీ ఏరియాల్లో ఏనుగుల వల్ల పలు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెల్లడించారు. చిత్తూరు జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు శ్రీకాకుళం, సాలూరు ప్రాంతాల్లో ఈ సమస్య అధికంగా ఉందన్నారు. అటవీ భూమిని ఆక్రమించడం వల్ల ఏనుగులే జనవాసాల్లోకి వస్తున్నాయో లేక ఏం జరుగుతుందో తెలియడం లేదన్నారు. కానీ ఈ తరహా సమస్యను కర్ణాటక ప్రభుత్వం చాలా పకడ్బందీ ప్రణాళికతో నిరోధిస్తుందని తెలిపారు. అందులో భాగంగా ఈ ప్రభుత్వం చాలా ఏనుగులకు శిక్షణ ఇచ్చిందన్నారు. అంతేకాకుండా అవి ఎలా వ్యవహరించాలో కూడా శిక్షణ ఇచ్చారని చెప్పారు. ఇక ఏనుగులు జనావాసా ప్రాంతంలోకి రాకుండా..

వాటికి ప్రత్యేక మార్గం ద్వారా వెళ్లేలా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా ఆ ప్రాంతంలోని రైతుల భద్రతతో పాటు సురక్షిత చర్యలు తీసుకున్నట్లు అవుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలోని పలు ఏజెన్సీ ప్రాంతాల్లో ఏనుగులు ఊళ్లలోకి దూసుకు వచ్చి.. పంట పొలాలను నాశనం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ దాడుల కారణంగా పలువురు మృత్యువాత పడుతున్నారు. ఏ సమయంలో ఎటువైపు నుంచి ఏనుగులు దాడి చేస్తాయో తెలియన ఓ విధమైన భయాందోళన పరిస్థితి ఆ ప్రాంత ప్రజల్లో నెలకొంది. అంతేకాకుండా.. ఈ ఏనుగుల దాడి కారణంగా.. పలు గ్రామాల ప్రజలు ఇప్పటికే సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు.

# కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు

**నల్లగొండ:** నోటీసులు ఎన్ని ఇచ్చినా ధైర్యంగా ఎదుర్కొంటామని,బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ఇచ్చిన నోటీసులపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ స్పందించారు. చట్టాలు, న్యాయ వ్యవస్థపై తనకు నమ్మకం ఉందని, కాంగ్రెస్, బిజెపి ఆడుతున్న నాటకంలో భాగంగానే నోటీసులు ఇచ్చారని మండిపడ్డారు. ప్రజా సమస్యలు గాలికొదిలి తమకు నోటీసులిస్తున్నారని, దిక్కుతోచని పరిస్థితుల్లోనే కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చారని కెటిఆర్ మండిపడ్డారు. ప్రజాపాలన కమిషన్ల పాలనగా మారిందని ధ్వజమెత్తారు. కమిషన్లు తప్ప రేవంత్ ప్రభుత్వానికి పాలన చేతకాదు అని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యేలు, మంత్రులే కమిషన్లపై మాట్లాడుతున్నారని, ఎన్ని నోటీసులు ఇచ్చినా దూదిగింజల్లా ఎగిరిపోతాయన్నారు. కాళేశ్వరం దర్యాప్తు కీలక దశకు చేరుకున్న సందర్భంగా మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రులు హరీష్‌రావు, ఈటల రాజేందర్‌లు విచారణకు రావాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నోటీసులు జారీచేసింది. ముగ్గురు హాజరయ్యేందుకు 15 రోజులు గడువును కమిషన్ ఇచ్చింది. కమిషన్ ఎదుట హాజరై కమిషన్ అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని జస్టిస్ పిసి ఘోష్ ఈ నోటీసుల్లో పేర్కొన్న విషయం తెలిసిందే.

ఈ రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజా పాలన కాదు.. కమిషన్ల పాలన అని కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. గత 17 నెలలుగా పాలన చేతకాక, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించే నాటకాలు ఆడుతోంది అని ధ్వజమెత్తారు. కమిషన్‌లు తప్ప ప్రభుత్వానికి మరో దారి కనిపించట్లేదు. పాలన కనిపించడం లేదు. డైరెక్ట్‌గా కాంట్రాక్టర్లు సచివాలయంలో ధర్నా చేయడం వాస్తవ పరిస్థితిని స్పష్టం చేస్తోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులే కమిషన్‌లు లేనిదే పనులు జరుగడంలేదు అని స్వయంగా చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ని అడుగుతున్నా.. ఎస్ఎల్‌బిసి టన్నెల్ కూలింది, 8 మంది ప్రాణాలు కోల్పోయారు. అక్కడ సహాయక చర్యలు చేపట్టే తెలివి కూడా లేకపోయింది. మీ

కమిషన్‌ల ఆరాటంతో మృతదేహాలను వెలికితీయడానికి సైతం సాహసం చేయలేకపోయారు. అక్కడ ఏం జరిగిందో ఇప్పటికీ చెప్పలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. నల్గొండలో సుంకిశాల ప్రాజెక్ట్ కూలింది, ఇప్పటికీ ప్రభుత్వం స్పందించలేదు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. కాంగ్రెస్, బీజేపీ కలిసి నాటకాలు ఆడుతున్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టుపై కుట్రలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధిని బలిగొంటున్నారు. ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తాయి. నిజాయితీ ఎప్పటికీ ఓడిపోదు. మీరు ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేయలేని చేతకాని ప్రభుత్వం ఇది.

తులం బంగారం ఏమైంది? 4 వేల రూపాయల పింఛన్లు ఏమయ్యాయి? మీరు ఎన్ని నోటీసులు ఇచ్చినా అవి దూది పింజల్లా ఎగిరిపోతాయి. మీవి అన్ని చిల్లర

ప్రయత్నాలు మాత్రమే. ప్రజలు మిమ్మల్ని తిరస్కరించనున్నారు. రేవంత్ రెడ్డికి బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే వస్తాయి. ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని కేటీఆర్ పేర్కొన్నారు.

# పాకిస్తాన్‌లోనే పెళ్లి చేసుకో

**న్యూఢిలీ:** గూఢచర్యం కేసులో అరెస్టయిన హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా కేసు దేశవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. ఈ కేసు దర్యాప్తును అధికారులు ముమ్మరం చేశారు. దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఐఎస్ఐ హ్యాండ్లర్‌తో జ్యోతి చాటింగ్ వివరాలు వెలుగులోకి వచ్చాయి. అందులో తనని పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలంటూ జ్యోతి కోరడం గమనార్హం.ఐఎస్ఐతో సంబంధాలున్న అలీ హసన్ అనే వ్యక్తితో జ్యోతి నిత్యం టచ్‌లో ఉంటున్నట్లు అధికారులు తమ దర్యాప్తులో ఇప్పటికే గుర్తించిన విషయం తెలిసిందే. భారత్‌కు సంబంధించిన రహస్య కార్యకలాపాల గురించి వీరిద్దరూ చర్చించుకున్నట్లు తేల్చారు. వాటిని రహస్యంగా ఉంచేందుకు పలు ఎన్‌క్రిప్ట్ చేసిన ప్లాట్‌ఫారమ్‌లను వినియోగించినట్లు విచారణలో తేలింది. స్నాప్‌చాట్, టెలిగ్రామ్, వాట్సాప్‌లో కోడ్ ల్యాంగ్వేజ్‌లో మాట్లాడుకున్నట్లు దర్యాప్తు అధికారులు గుర్తించారు. భారతదేశ అండర్‌కవర్ ఆపరేషన్లకు సంబంధించి సంకేత భాషలో వారి మధ్య సాగిన సంభాషణలు దర్యాప్తు బృందానికి లభించాయి. చాటింగ్ సందర్భంగా 'నన్ను పాకిస్థాన్‌లో పెళ్లి చేసుకోవాలి' అని జ్యోతి కోరింది. ఇందుకు సంబంధించిన చాటింగ్ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. మరోవైపు పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో తనకు సంబంధాలు ఉన్నట్లు జ్యోతి అంగీకరించినట్లు తెలిసింది. న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ ఉద్యోగి డానిష్‌తో తాను నిత్యం టచ్‌లో ఉండేదాన్ని ఆమె దర్యాప్తు అధికారుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. 2023లో వీసా కోసం పాక్ హైకమిషన్‌కు వెళ్లిన సమయంలో డానిష్‌తో తొలిసారి పరిచయం ఏర్పడినట్లు వెల్లడించింది.'అవును.. పాకిస్థాన్ ఏజెంట్లతో నాకు సంబంధాలున్నాయి' అంటూ విచారణలో సంచలన వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్ తరపున గూఢచర్యం చేసినట్లు ఆమె అంగీకరించిదని హిసార్ పోలీసు ప్రతినిధి తెలిపారు. ఇటీవల అరెస్ట్ అయిన హర్యానాకు చెందిన జ్యోతి మల్హోత్రా, పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెంట్లతో సంబంధాలు కలిగి ఉన్నట్లు ఒప్పుకుందని, న్యూఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ మాజీ అధికారి డానిష్‌తో తాను తరచుగా సంప్రదింపులు జరిపిందని ఆమె ఒప్పుకున్నారన్నారు. 'ట్రావెల్ విత్ జో' అనే యూట్యూబ్ ఛానల్ ఉన్న జ్యోతి మల్హోత్రా 2023లో పాకిస్తాన్ వెళ్లడానికి వీసా పొందడానికి ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్‌కు వెళ్లినట్లు తెలిపింది. అక్కడ అహ్సన్-ఉర్-రహీం అలియాస్ డానిష్‌తో పరిచయం ఏర్పడిందని, తన మొబైల్ నంబర్ తీసుకొని తరచుగా అతనితో మాట్లాడేదానినని, రెండుసార్లు పాకిస్థాన్‌కు కూడా వెళ్లానని తెలిపింది. అక్కడ డానిష్ తనకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశాడని, అంతేకాకుండా తన ప్రయాణానికి కూడా

ఏర్పాట్లు చేశాడని

విచారణలో చెప్పింది. డానిష్ ద్వారా పరిచయమైన అలీ హసన్ అనే వ్యక్తి తనకు పాకిస్థాన్ నిఘా అధికారులుగా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే ఇద్దరు వ్యక్తులను పరిచయం చేశాడని తెలిపింది. షకీర్ మొబైల్ నంబర్‌ను తన మొబైల్‌లో 'జాట్ రాధావన్' అనే పేరుతో సేవ్ చేసుకున్నానని.. అందువల్ల తనను ఎవరూ అనుమానించలేదని తెలిపింది. భారతదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తాను వాట్సాప్, స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పాక్ ఏజెంట్లతో టచ్‌లోనే ఉన్నానని.. ఈ క్రమంలోనే దేశానికి సంబంధించిన సమాచారాన్ని వారికి షేర్ చేసేదానినని జ్యోతి మల్హోత్ర ఒప్పుకుంది. ఢిల్లీలోని పాక్ హైకమిషన్‌లో డానిష్‌ను తాను చాలాసార్లు కలిసినట్లు తెలిపింది. త్రివిధ దళాల వివరాలను పాకిస్థాన్ నిఘా సంస్థకు చెందిన కార్యకర్తలతో, ముఖ్యంగా పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌గా ఉన్న షకీర్, రాణా షాబాజ్ అనే వ్యక్తులతో అత్యంత సున్నితమైన సమాచారాన్ని పంచుకున్నట్లు అధికారుల విచారణలో అంగీకరించింది. ఎవరికి అనుమానం రాకుండా స్నాప్‌చాట్, టెలిగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లలో వేరే ఐడిలను ఇందుకు ఉపయోగించింది. అట్టారి, రాజస్థాన్ సరిహద్దుల్లో దళాల మోహరింపునకు సంబంధించిన రహస్య వివరాలను షకీర్‌తో షేర్ చేసినట్లు విచారణలో తాను చేసిన తప్పులను ఒప్పుకుంది.

# రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోంది

అనంతపురం: రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందని,. భయపెట్టి పాలన చేయాలనుకోవడం మూర్ఖత్వం అని వైకాపా సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రె అన్నారు.. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదని హితవుచెప్పారు.. ఉమ్మడి అనంతపురం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జ్‌ల సమావేశంలో పాల్గొన్న మిథున్‌రెడ్డి.. ప్రభుత్వంపై సంచలన వ్యాఖ్యలు చేశారు.. అసలు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో మద్యం కుంభకోణం జరగలేదని స్పష్టం చేశారు.. కట్టుకథలతో మద్యం కుంభకోణం జరిగిందని టీడీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మండిపడ్డారు.. ఇక, వైఎస్ జగన్ ఇచ్చిన సంక్షేమ పథకాలు ఆపడం దారుణమైన విషయం అన్నారు.. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా.. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయకుండా.. ప్రజల దృష్టిని మరల్చడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మండిపడ్డారు.. అనంతపురం జిల్లాలో రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డీటీ)కి విదేశీ నిధులు ఆపడం దుర్మార్గం

అని ్గ÷ర్ అయ్యారు.. హంద్రీనీవా లైనింగ్ పనులపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి.. ఏపీ ప్రభుత్వంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. మంగళవారం రోజు సంచలన వ్యాఖ్యలుచేసిన విషయం విదితమే.. ప్రభుత్వంపై నిప్పులు చెరుగుతూనే అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు.. ఇప్పుడు ఉన్న అధికారులు అన్యాయమైన పనులు చేస్తే.. రేపు మళ్లీ మన రోజు వస్తుంది.. ఇప్పుడు పేర్లు రాసిపెట్టుకొండి.. రిటైర్డ్ అయినా.. విదేశాలకు పారిపోయినా.. తీసుకొచ్చిన సినిమా చూపిస్తామంటూ సీరియస్ వార్నింగ్ ఇచ్చిన విషయం తెలిసిందే..

# చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్

అమరావతి: కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతోందని వైఎస్సార్‌సీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. వైఎస్ జగన్ చేసిన సంస్కరణలను చంద్రబాబు సర్వనాశనం చేస్తున్నారని అన్నారు. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదని హితవు పలికారు. ఇంటింటికీ రేషన్ సరఫరా వాహనాలు రద్దు చేయడం సరికాదు. వైఎస్ జగన్ చేసిన సంక్షేమ పథకాలు ఆపడం దారుణం. చంద్రబాబు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. తాడేపల్లిలో మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ..'వైఎస్ జగన్ తెచ్చిన సంస్కరణలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి. కానీ, ఆ సంస్కరణలను చంద్రబాబు సర్వనాశనం చేస్తున్నారు. రేషన్ డెలివరీ వాహనాల వ్యవస్థను చంద్రబాబు తొలగించారు. ఈ వాహనాల ద్వారా పేదలకు ఎంతో ఉపయోగం జరిగింది. అలాంటి వ్యవస్థను చంద్రబాబు ఎలా నాశనం చేయగలుగుతున్నారు?. ఎండీయూల తొలగింపు ద్వారా 20వేల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. 2.60 లక్షల మంది వాలంటీర్లను కూడా రోడ్డున పడేశారు.ఇంటింటికీ మద్యం సరఫరా చేస్తూ రేషన్ బియ్యాన్ని ఆపేయటం ఏంటి?. పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ నిలిపేసేందుకు ప్రభుత్వం ఎ÷-లాన్ చేస్తోంది. ఫస్ట్ ఎండీయూ వాహనాలు ఆ తర్వాత డిపోలు తొలగిస్తారు.

# వర్షాలు పడేటప్పుడు ప్రజలు అప్రపత్తంగా ఉండాలి ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు పిలుపు


**మైదుకూరు (కడప) ఉదయం ప్రతినిధి**

భారీ వర్షాలు పడుతున్న సమయంలో ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని, పోలీసు అధికారులు ప్రజలకు అవగాహన కల్పిస్తారని, జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు సూచించారు.నీటి వనరుల పర్యవేక్షణ మరియు భద్రతా చర్యలు..చెరువులు, కుంటలు, నదులు, కాలువలు మరియు ఇతర జలాశయాలను నిరంతరం పోలీసు అధికారులు పర్యవేక్షించాలన్నారు.ప్రమాదకర స్థాయిలో నీరు ఉన్న ప్రదేశాలలో, లోతును సూచించే మరియు ప్రమాదం గురించి హెచ్చరించే బోర్డులను ఏర్పాటు చేయాలని. ఉదాహరణకు, "లోతుగా ఉంది, దయచేసి దూరంగా ఉండండి", "ఈత కొట్టడం నిషేధం", "పిల్లలు లోపలికి అనుమతించబడరు" వంటి సంకేతాలు ఉపయోగించాలన్నారు.గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులతో సమావేశాలు ఏర్పాటు చేసి, నీటి వనరుల దగ్గర పిల్లలు వెళ్లకుండా చూడాల్సిన ఆవశ్యకతను వివరించాలన్నారు. నీటిలో దిగడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను నీటి వనరుల దగ్గరకు వెళ్లకుండా చూసుకోవాలని, ముఖ్యంగా వర్షాలు పడుతున్నప్పుడు లేదా నీటిమట్టాలు ఎక్కువగా ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అవసరమైతే, నీటి వనరుల దగ్గర నిఘా ఉంచడానికి స్థానిక యువకులను నియమించాలని. వీరు పిల్లలు లేదా ఇతరులు ప్రమాదకర ప్రాంతాల్లోకి వెళ్లకుండా గమనిస్తూ ఉంటారని తెలిపారు. నదులు పొంగిపొర్లే అవకాశం ఉన్న ప్రాంతాలు, కట్టలు బలహీనంగా ఉన్న ప్రదేశాలు, మరియు చరిత్రలో వరదలు వచ్చిన ప్రాంతాలను గుర్తించాలన్నారు. గ్రామంలోని ట్యాంకులు లేదా చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల నీటిమట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని. పూర్తి నీటిమట్టానికి చేరుకున్న ట్యాంకుల వద్ద ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఏదైనా నీటి వనరు ప్రమాదకర స్థాయిలో ఉంటే లేదా వరదలు వచ్చే అవకాశం ఉంటే, వెంటనే స్థానిక పరిపాలనాధికారులకు, (మండల స్థాయి అధికారులు, పోలీసు రెవెన్యూ అధికారులు) సమాచారం ఇవ్వాలన్నారు.వరదలు వచ్చే అవకాశం ఉంటే, గ్రామస్తులకు ముందస్తు హెచ్చరికలు అందించడానికి ఏర్పాట్లు చేయాలని (ఉదాహరణకు, మైకులు, మొబైల్ సందేశాలు) చెప్పారు.ప్రజలను తరలించాల్సిన అవసరం ఏర్పడితే, సురక్షితమైన ఆశ్రయ కేంద్రాలను లేదా ఎత్తైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు.వర్షాకాలంలో ప్రజల భద్రతకు సంబంధించి, అన్నమయ్య జిల్లా పోలీసు యంత్రాంగం ఎప్పటికీ అప్పుడు సమాచారం ఇస్తూ ఉంటుందని. జిల్లా ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉంటూ పోలీసులు జారీ చేసే సమాచారాన్ని గమనిస్తూ ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ.వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ గారు ఓ ప్రకటనలో తెలియజేశారు.

# ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం "యోగా"

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**అమరావతి, ఉదయం న్యూస్, మే 21:**



11వ యోగా ఇంటర్నేషనల్ డేను ఆంధ్రప్రదేశ్‌లో ఘనంగా నిర్వహిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నాగరికతకు భారతదేశం పెట్టింది పేరన్నారు. యోగా మన వారసత్వమని, యోగా ఇంటర్నేషనల్ డేగా గుర్తింపు రావడానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కారణమన్నారు. యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని తెలిపారు. నేడు ప్రపంచంలో అన్ని దేశాల్లో జరుపుకునే కార్యక్రమం యోగా అని చెప్పుకొచ్చారు. యోగా అనేది కొద్ది మందికో లేకుంటే కొన్ని ప్రాంతాలకో సంబంధించింది కాదని అన్నారు.అందరి జీవితాల్లో యోగా అనేది ఒక భాగం కావాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రపంచానికి భారత్ అందిస్తున్న గొప్ప వరం యోగా అని ఆయన చెప్పుకొచ్చారు. ఫొటోలు, ఈవెంట్ కోసం ఒక రోజు చేసే కార్యక్రమం కాదన్నారు. ప్రతి ఒక్కరిలో ప్రగాఢమైన మార్పు తీసుకొచ్చే కార్యక్రమం యోగా అని తెలిపారు. యోగా దినోత్సవాన్ని ప్రధాని మోదీ ఒక దీక్ష , పట్టుదలతో చేస్తున్నారన్నారు. బుధవారం నుంచి నెల రోజుల పాటు యోగాంధ్ర -2025 పేరుతో ప్రచార కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2 కోట్ల మంది పాల్గొనేలా కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. 5 లక్షల మందితో వచ్చే నెల 21 తేదీన యోగా డే నిర్వహిస్తామని, ఉదయం 7 నుంచి 8 గంటల వరకూ విశాఖపట్నం రామకృష్ణ బీచ్‌లో యోగా డే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 10 లక్షల మందికి యోగా సర్టిఫికెట్ ఇస్తామన్నారు.యోగా వల్ల తనకు మానసిక ప్రశాంత ఏర్పడిందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. అనేక స్వచ్ఛంద సంస్థలు యోగాను ప్రమోట్ చేస్తున్నాయని తెలిపారు. 26 జిల్లాల్లో నెల రోజుల పాటు యోగాంధ్ర పేరుతో ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. మీడియా సైతం యోగాను ప్రమోట్ చేసేందుకు కృషి చేయాలని కోరారు. 2,500 మందిని మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.కాగా విజయవాడ హరిత బెరంపార్కులో యోగాంధ్ర జన జాగృతి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. మే 21 నుంచి జూన్ 21 వరకు నెల రోజుల పాటు యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశించేలా అవగాహన, శిక్షణ ఇవ్వనున్నారు. నిపుణులు రూపొందించిన యోగా కామన్ ప్రోటోకాల్ ప్రకారం శిక్షణ, అభ్యాసం చేస్తారు. యోగాలో శిక్షణ పొందిన కనీసం 20 లక్షల మందికి సర్టిఫికెట్ల జారీకి ఏర్పాట్లు జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 100 పర్యాటక ప్రాంతాల్లో ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జూన్ 21న విశాఖ ఆర్కే బీచ్‌లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, వార్డు స్థాయిలో ప్రజలకు యోగా ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని, ప్రతి ఒక్కరూ తమ జీవన మార్గంలో యోగా అభ్యసనాన్ని భాగం చేసుకోవాలని ఏపీ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం) ఎంటీ కృష్ణబాబు తెలిపారు. యోగాంధ్ర మాసోత్సవాల ప్రారంభ కార్యక్రమంలో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఆయుష్ డైరెక్టర్ కె.దినేష్ కుమార్, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, యోగా ఔత్సాహికులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కోహెడ మండల కాంగ్రెస్ పార్టీ సంస్థాగత సన్నాహక సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్

**కోహెడ ప్రతినిధి,ఉదయం న్యూస్**

గ్రామ పట్టణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుల దరఖాస్తుల స్వీకరణ ముఖ్య నేతల అభిప్రాయ సేకరణ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్.పార్టీ సంస్థాగత అభివృద్ధి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఊరూర కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని నేతలకు దిశా నిర్దేశం.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కి గ్యాస్, సన్న బియ్యం పంపిణీ,సన్న వడ్లకు బోనస్,ఇందిరమ్మ ఇళ్లు ,కొత్త రేషన్ కార్డులు, రెండు లక్షల రైతు రుణమాఫీ, ఏడాది కాలంలోనే 60 వేలకు పైగా ఉద్యోగాల భర్తీ ,గిరిజనలకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాలు కొనసాగిస్తుందని వీటిని గ్రామగ్రామాన ప్రజల్లో వివరించాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రంలోనే హుస్నాబాద్ ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని తెలిపారు.హుస్నాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి జిల్లా ఎస్పీ:

**ఉదయం న్యూస్ వనపర్తి.**



జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్, హనుమాన్ జయంతి పండుగల సందర్భంగా బుధవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో మతపెద్దలతో శాంతి సమావేశాన్ని నిర్వహించారు..ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ .. బక్రీద్ ,హనుమాన్ జయంతి పండుగ పర్వదినాలను శాంతియుత వాతావరణంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ పండుగ జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నార.ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే పశువుల అక్రమ రవాణా కట్టడికి జిల్లా పరిధిలో పశుసంవర్ధక శాఖ సిబ్బందితో 3 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉంటేనే, పరిశీలించి అనుమతిస్తారని అన్నారు. ప్రధానంగా నిబంధనలు విరుద్ధంగా పశువులు అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, చట్టాన్ని ఏవరు కూడా తమ చేతుల్లోకి తీసుకొని శాంతిభద్రతలకు విఘాతం కల్పించే పరిస్థితులు తీసుకొనిరావద్దని అన్నారు. ఏదైనా సమస్య వుంటే సామరస్య పరిష్కారానికి పోలీస్ అధికారులు నిరంతరం అందుబాటులో వుంటారని అన్నారు. ముఖ్యంగా యువత ఆవేశంతో చేస్తున్న చిన్న తప్పులు శాంతి భద్రతల సమస్యగా తలెత్తె ప్రమాదం వుంటుంది కాబట్టి వివిధ వర్గాల మతపెద్దలు యువతకు సమన్వయం పాటించేలా దిశానిర్దేశం చేయాలని అన్నారు.
ప్రధానంగా జిల్లాలో ఏచిన్న సంఘటన జరిగిన ఎడిటింగ్ చేసి సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజల ఐక్యతను, సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టడం తద్వారా శాంతి భద్రతల సమస్య సృష్టించే ప్రయత్నం చేస్తున్న వారిపై పోలీస్ మీడియా మానిటరింగ్ సెల్ నిఘా పెట్టిందని తెలిపారు. అదేవిధంగా సభలు, సమావేశాలు,
ర్యాలీలకు ఖచ్చితంగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, తద్వారా అవసరమైన భద్రతను కల్పించేందుకు దోహదపడుతుందని అన్నారు. ఈద్గా ప్రాంతాలలో ముస్లిం సోదరుల సామూహికంగా ప్రార్థన కోసం వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగ కుండా ట్రాఫిక్ ,పార్కింగ్ ,పోలీస్ బందోబస్తు ఏర్పాటుకు ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ శాంతి సంఘ సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డీఎస్పీ, ఉమామహేశ్వరరావు, వనపర్తి మున్సిపల్ కమిషనర్, ఎన్ వెంకటేశ్వర్లు, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, వనపర్తి పశువైద్యశాఖ ఏడి, మీరజ్ అహ్మద్, వెటర్నరీ డాక్టర్, మల్లేష్, జిల్లాలోని గోషాల నిర్వహకులు, వివిధ కులాల మత పెద్దలు పాల్గొన్నారు.

# వేపకంపల్లి నాగులేరు ప్రక్కన ఉన్న సిమెంట్ రోడ్డును బాగు చేయండి



భారత కమ్యూనిస్టు పార్టీ( సిపిఐ) సైదా డిమాండ్

**కారంపూడి, ఉదయం న్యూస్, మే 21**

: భారత కమ్యూనిస్టు పార్టీ కారంపూడి మండలం వేపకం పల్లి గ్రామ శాఖ మహాసభను బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి కారంపూడి మండల కార్యదర్శి షేక్ సైదా మాట్లాడుతూ, వేపకంపల్లి లో పలు సమస్యలను ప్రస్తావించారు. అలాగే జ్ఞాపకం పల్లి ఊరు బయట ఉన్న నాగలేరు బ్రిడ్జి పక్కన సిమెంట్ రోడ్డు అధ్వానంగా ఉండి పాదాచార్లకు అలాగే వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉన్నది కాబట్టి తక్షణమే దానికి మరమ్మతులు చేయవలసిందిగా ఆయన కోరారు
. భారత కమ్యూనిస్ట్ పార్టీ పేదల కోసం బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేస్తుందని కాబట్టి ప్రజలందరూ కూడా సిపిఐ పార్టీని ఆదరించి సభ్యులుగా చేరవలసిందిగా ఆయన కోరారు. అనంతరం వేపకంపల్లి శాఖ కార్యదర్శిగా షేక్ చిన్న సైదులు సహాయ కార్యదర్శిగా చాంద్బాషాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సైజాను, హెూలీ మౌలాలి, సైదులు, నాసర్వలి, తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, CMRF చెక్కుల పంపిణీ కార్యక్రమంలో....

**ఉదయం న్యూస్ వనపర్తి**



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల ప్రజలు, గ్రామీణ ప్రాంతాలు సైతం సర్వతో ముఖాభివృద్ధి సాధిస్తున్నాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారుబుధవారం పట్టణంలోని కళ్యాణసాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, %జవీ=ఖీ% చెక్కుల పంపిణీ కార్యక్రమంలో %మీూా% పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోనే తెలంగాణ రాష్ట్రం సర్వతో భివృద్ధి సాధిస్తుందని...మారుమూల ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలకు సైతం ప్రభుత్వ పథకాలు గడపగడపకు చేరుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు
ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయబడిందన్నారుపల్లె ప్రాంతాల్లోని నిరుపేదలు సైతం %మీూా%లు, %పూ%లు, మంత్రులు, తినే సన్న బియ్యం భోజనాన్ని ప్రతి ఇంట్లో తింటున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారుకాంగ్రెస్ ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క పథకం నిజమైన లబ్ధిదారులకు అందుతుందని మరో మూడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వ పాలననే కొనసాగుతుందనీ
రానున్న లోకల్ బాడీ ఎన్నికలలో ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెపిలిపించుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు
ఈ సందర్భంగా ఆయన 503 మంది %జవీ=ఖీ% లబ్ధిదారులకు 12626000 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారుఅదేవిధంగా 201 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు సంబంధించి 20122316 కోట్ల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారుకార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, %ూజజ% సభ్యులు శంకర్ ప్రసాద్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి జిల్లా దిశ కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్లు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆయా మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, సింగిల్ విండో అధ్యక్షులు డైరెక్టర్లు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, వనపర్తి మా మున్సిపల్ మార్చి వైస్ చైర్మన్, పట్టణ మాజీ కౌన్సిలర్లు, యువకులు మహిళలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బద్వేల్ మున్సిపాలిటీలో జరిగిన 100 కోట్ల రూపాయల అవినీతిపై సిట్టింగ్ జడ్జి ద్వారా విచారణ జరిపించాలి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్



**బద్వేలు ఉదయం ప్రతినిధి**

వైసిపి ప్రభుత్వం లో 130 కోట్ల నిధులతో బద్వేలు పట్టణాన్ని బాగా అభివృద్ధి చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని అభివృద్ధి అంటే చిన్నపాటి వర్షానికి బద్వేల్ పట్టణం జలమయం అవడమా అని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ విమర్శించారు బద్వేల్ పట్టణంలో డ్రైనేజీ కాలువలు వేయకుండా సిసి రోడ్లు ఎక్కడబడితే అక్కడ ఎలా బడితే అలా కాంట్రాక్టుల బిల్లుల కోసం వారి స్వలాభం కోసం వేయడం కారణంగా బద్వేల్ మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లేనందువలన చిన్నపాటి వర్షానికి బద్వేలు పట్టణం జలమయమై నీళ్లు నిలువ ఉండడం వలన పట్టణ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మురికి చేరి అంటువ్యాధులు ప్రబలుతున్నాయని ఆయన అన్నారు. 130 కోట్ల నిధుల పైన జరిగిన పనుల పైన సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగా వెంకటరమణ. ఏసన్న రావణ పాల్గొన్నారు



# నెట్టికంటి అభయాంజనేయ స్వామి దేవాలయంలో కొనసాగిన విశేష పూజలు అన్నదాన కార్యక్రమాలు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**

సిరివెళ్ల మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల నెట్టికంటి అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం ఉదయం నుండి విశేష పూజలు కొనసాగాయి అశేష భక్త జన సందోహం మధ్య ఆంజనేయ స్వాముల వారికి గణపతి పూజ, కుంకుమ పూజ, కలశపూజ, పంచగవ్యప్రాసన, పృథ్విఘరణము, పుణ్యాహవానము నిర్వహించారు. భక్తుల కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చుతూ నిత్యం ధూప దీప నైవేద్యాలతో ఆధ్యాత్మిక వైభవంగా విరాజిల్లుతున్న శ్రీ నెట్టికంటి అభయ ఆంజనేయ స్వామి దేవాలయము నందు శ్రీ సీతారామచంద్రమూర్తి కళ్యాణ మహెూత్సవ కార్యక్రమాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు అనంతరం ఆలయ అర్చక స్వాములు నిర్వాహకులు ప్రముఖులు గ్రామ పెద్దలు తీర్థప్రసాదములతో పాటు హాజరైన భక్త జన సందోహానికి అంతటికి ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. 22 గురువారం కళాకారుల ఆధ్యాత్మిక చక్రభజన కార్యక్రమం అన్నదాన కార్యక్రమం గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

# మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ రాయపాటి ఆకస్మిక తనిఖీలు

**గుంటూరు, ఉదయం న్యూస్, మే 21:**



ఏపీ మహిళా కమిషన్ చైర్మన్ రాయపాటి శైలజ గుంటూరులోని శక్తి సదన్, సఖీ వన్ స్టాప్ సెంటర్, బాలల పరిరక్షణ విభాగం, గృహ హింస నిరోధక విభాగం, ఎన్టీఆర్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్‌లను ఆకస్మికంగా పరిశీలించారు.శక్తి సదన్‌లో ఉండే బాధిత మహిళలతో మాట్లాడి, వారి సమస్యలు తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులతో మహిళలకు ఉపాధి అవకాశాలు, అవసరమైన సహాయాలు అందిస్తున్నామని తెలిపారు.గత వైసీపీ పాలనలో దిశా చట్టం పేరుతో మహిళలను మోసం చేశారని, కేంద్రం నిధులు మంజూరు చేసినప్పటికీ.. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో బాధితులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు రాబోయే రోజుల్లో మహిళల కోసం ప్రత్యేక
వెబ్‌సైట్ ఏర్పాటు చేస్తామని, రాజధాని మహిళ రైతులపై జరిగిన దాడులపై త్వరలో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# 100 ఏళ్ల పండు టాకు -అవస్థలు ఎన్నో...

**కొడుకులు ,కోడల్లు,కూతురు ఉన్న పట్టించుకోని వైనం?**

**వికలాంగుడైన చిన్న కొడుకే దిక్కు..**

**పింఛన్ డబ్బులతో మందులకు కూడా చాలని వైనం**

**లక్ష అప్పు ఉంది ఎలాతీర్చాలో తెలియటంలేదు**

**లబోదిబోమంటున్నా తల్లి, కొడుకు**

**మంచి మనసున్న దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలంటూ వేడుకోలు...**





మైదుకూరు (బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి

ఆమె ఓ వృద్ధ పండు టాకు ఆమె వయస్సు నిజంగా నూరు వసంతాల లోపు జరుగుతూ ఉన్నాయి ఆమెకు నలుగురు కొడుకులు ,ఒక కుమార్తె సంతానం కాగా భర్త ఎప్పుడో చనిపోయాడు ,సంతానంలో ఒక కుమారుడు మరణించాడు ఇక మిగిలిన ఇద్దరు కుమారులకు కుమార్తెకు పెళ్లిళ్లు అయ్యాయి చిన్న కుమారుడు ఉంటే రెండు కాళ్లు లేని వికలాంగుడు ఇక ఈ వృద్ధ పండుటాకు పరిస్థితి అగమ్య గోచరం అరణ్య రోదన ఆమె పడుతున్న బాధలు చూస్తే వర్ణనాతీతం ఆ వృద్ధురాలి బాధలు ఆమె మాటల్లో వింటే మనసు చెల్లించక తప్పదు కుమారులు ఉన్నా కోడళ్ళు ఉన్నా కూతుళ్లు అల్లుడు మనవాళ్లు మనవరాలు ఎందరు ఉన్నా ఆమెను పట్టించుకున్న పాపాన పోలేదు .అటువంటి దయార్ధ్ర హృదయం ఆ చిన్న కొడుకు అయిన వెంకటేశ్ వికలాంగుడే తప్ప మిగిలిన వారెవ్వరూ ఆమెను కనీసం చూడను కూడా రారంటే అతిశయోక్తి మాత్రం కాదు వారు పడుతున్న బాధలు అవస్థలు చూస్తూ ఉంటే మనసు చలించక తప్పదు అటువంటి దీన గాథ ఇది కడప జిల్లా బ్రహ్మంగారిమఠం మండలంలోని ఎద్దులాయపల్లె గ్రామంలోనివాసం ఉంటున్న పేగడ వెంకటేశు చనిపోయాడు ఆయన భార్య పే గడ సుబ్బ లక్ష్మమ్మ సుమారు వంద సంవత్సరాలు ఉంటాయి ఈమెకు నలుగురు కుమారులు ఒక కుమార్తె అందులో భర్త చనిపోగా ఒక కుమారుడు చనిపోయాడు మిగిలిన ఇద్దరు కుమారులు కుమార్తెకు వివాహాలయ్యాయి వారి పిల్లలకు కూడా పెళ్లి ళ్ళు అయ్యాయి చిన్న కుమారుడు వెంకటేష్ వికలాంగుడు వీరిద్దరూ మాత్రమే ప్రస్తుతం జీవనం సాగిస్తూ ఉన్నారు వీరి బాధలు పట్టించుకునే నాధుడు లేక అనేక ఇబ్బందులు పడుతూ ఉన్నారు అందులో భాగంగా బుధవారం "ఉదయం ప్రతినిధి"ఎద్దులాయపల్లె లో వారిని కలవగా వారి మాటలలోనే వారి బాధలు వర్ణనాతీతంగా వర్ణించారు ఆమె చిన్న కుమారుడు వెంకటేష్ మాట్లాడుతూ మేము ఎద్దులాయపల్లి గ్రామంలో నివాసం ఉంటున్నాము నాకు రెండు కాళ్లు లేవు మా అమ్మ వంద సంవత్సరాల వృద్ధురాలు మా అన్నలకు ,అక్కకు పెళ్లిలై వారు వేరే కాపురాలు పెట్టుకుని ఉన్నారు మమ్మల్ని ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోవడం లేదు అందరికంటే నేనే చిన్నవాడిని మా అమ్మకు నేను నాకు మా అమ్మ మేమిద్దరమే ఉంటున్నాము ఆ వృద్ధ వయస్సులో ఉన్న మా అమ్మను నేనే చూసుకుంటున్నాను మా అక్క బావలు కానీ మా అన్న వదినలు కానీ వారి పిల్లలు కానీ మమ్మల్ని ఎవరు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు నాకు మా అమ్మకు ప్రభుత్వం నుంచి వచ్చే పింఛను డబ్బులతోనే మా అమ్మ జబ్బున పడితే చేసిన అప్పులకు కట్టాల్సిన వడ్డీ మందులకు సరిపోతుంది మాకు ఒక పూట జరగడం కూడా చాలా కష్టంగా ఉంది నాకు ముఖ్యంగా రెండే రెండు సమస్యలు ఉన్నాయి ఒకటి మా అమ్మ ఆరోగ్య పరిస్థితి ,రెండోది అప్పుల బాధలు ఈ రెండు సమస్యలు తీరితే ప్రభుత్వం వారు ఇచ్చే పింఛను డబ్బులతో మా జీవనం సాగిస్తామని కన్నీరు మున్నీరయ్యారు వృద్ధురాలు అయిన మా అమ్మ గత మూడు సంవత్సరాల క్రితం కిందపడి కాలు విరగడం వల్ల హాస్పిటల్లో చేర్చి ఆమె వైద్యం, మందులు ఖర్చుల నిమిత్తం సుమారు రెండు లక్షల 50 వేల రూపాయలు అప్పు చేయడం జరిగిందని అందులో నెలనెలా వడ్డీ అసలు చెల్లింపుగా పోను ఇంకను లక్ష రూపాయలు పైగా అప్పు ఉందని మాకు ఏదిక్కు లేక అవస్థలు పడుతూ ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు తెలుగు రాష్ట్రాలలో ఉండే ప్రజలు దాతలు మా బాధలను గమనించి మనసున్న మహానుభావులు దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని ఎదురు చూస్తున్నామన్నారు ఎవరైనా సహాయం చేయదలచిన వారు మా ఫోన్ పే నెంబర్ 93 46 68 70 16 కు డబ్బులు పంపాలని ఆ వికలాంగుడు ,వృద్ధురాలు వేడుకుంటున్నారు మీ దాతృత హృదయం కోసం ఎదురు చూస్తూ ఉంటామని పేర్కొన్నారు మీలో ఎవరైనా వికలాంగుడునైన నాతో మాట్లాడాలనుకునేవారు 83 09 43 19 53 నంబర్ కు ఫోన్ చేయవచ్చునని ఆయన విజ్ఞప్తి చేశారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ,ముఖ్యమంత్రి మంత్రులు, శాసనసభ్యులు ,ఇతర నాయకులు, అధికారులు స్పందించి మమ్మల్ని దాతృత హృదయముతో ఆదుకోవాలని వృద్ధురాలు అయిన సుబ్బలక్ష్మి వికలాంగుడైన వెంకటేష్ విజ్ఞప్తి చేశారు.వారికి సహాయం చేయదలచినవారు ఎవరైనా ఎంతైనా కొద్దో గొప్పో సహాయం అందించాలని ఆశిద్దాం...

# అలిపిరి పేలుడు సూత్రధారి నంబాల హతం.?



హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

టీడీపీ అధినేత ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు పై 20 ఏళ్ల క్రితం తిరుపతి సమీపంలోని అలిపిరిలో హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. మనం ఇప్పుడు మావోయిస్టులుగా పిలుచుకుంటున్న నాటి నక్సలైట్లు ఈ దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో బుల్లెట్ ప్రూఫ్ కారులో ప్రయాణిస్తున్న చంద్రబాబు స్వల్ప గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. అప్పటికే 9 ఏళ్ల పాటు ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా పనిచేసిన బాబు. ఆ తర్వాత అప్రహతిహతంగా తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం ఏపీకి మరోమారు సీఎంగా పనిచేస్తున్నారు.నాడు కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనం కోసం వెళుతున్న చంద్రబాబుపై నక్సలైట్లు క్లైమోర్ మైన్లు పెట్టి పేల్చారు. ఈ దాడికి నాటి నక్సల్స్ ఉద్యమంలో గెరిల్లా పోరాటానికి నాందీ పలికిన నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు అలియాస్ గంగన్న తాజాగా బుధవారం ఛత్తీస్ గఢ్ లో జరిగిన ఎన్ కౌంటర్ లో హతమైపోయాడు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన నంబాల, వరంగల్ లోని ఇప్పటి ఎన్ఐటీ నాటి ఆర్ఈసీలో ఇంజినీరింగ్ చదివి ఆ తర్వాత నేరుగా నక్సల్స్ ఉద్యమంలోకి ఎంట్రీ ఇచ్చేశాడు. ఎంట్రీ ఇవ్వడంతోనే గెరిల్లా పోరాటాలకు తెర లేపిన నంబాల కీలక రాజకీయ నేతలను టార్గెట్ చేస్తూ సాగాడు.దండ కారణ్యంలో కీలక భూమిక పోషించిన నంబాల, మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రంలోని ఎన్డీఏ సర్కారు మావోయిస్టులను సమూలంగా ఏరివేసేందుకు భారీ ఆపరేషన్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ లో ఇప్పటికే మావోయిస్టులకు పెద్ద ఎత్తున దెబ్బలు తగలగా, తాజాగా బుధవారం చత్తీస్ గఢ్ లోని నారాయణపూర్ జిల్లా అడవుల్లో జరిగిన ఎన్ కౌంటర్ లో 26 మంది మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో నంబాల కూడా ఉన్నట్లు పోలీసులు చెప్పారు.

చంద్రబాబు పై హత్యాయత్నంతో పాటుగా బలిమెల వంటి కీలక ఆపరేషన్లు కూడా నంబాల నేతృత్వంలోనే జరిగినట్లు సమాచారం. ఇక రాష్ట్ర విభజన జరిగిన తర్వాత విశాఖ జిల్లా పరిధిలో నాటి టీడీపీ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు తో పాటు మాజీ ఎమ్మెల్యే సివేరీ సోమలను కూడా మావోయిస్టులు హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ హత్యలకు కూడా నంబాలనే వ్యూహకర్తగా వ్యవహరించారట. మావోయిస్టుల ప్రస్థానంలో కీలక భూమిక పోషించడంతో పాటుగా నక్సల్స్ పేరును మావోయిస్టులు గా మార్చే ప్రక్రియలోనూ నంబాలది కీలక భూమికే. నంబాలపై రూ.1.5 కోట్ల మేర రివార్డు ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

## బద్వేలు ఆర్డీవో కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ కమిటీ సమావేశం

బద్వేలు ఉదయం ప్రతినిధి




బద్వేలు రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ.చంద్రమోహన్ అధ్యక్షతన డివిజనల్ లెవెల్ ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం బుధవారం బద్వేలు ఆర్డిఓ కార్యాలయంలో జరిగింది . ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రమోహన్ డివిజన్లో పెండింగ్లో ఉన్న 20 పోలీసు కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేయవలసిందిగా పోలీసు శాఖ వారిని ఆదేశించారు. ఇందుకు సంబంధించి అవసరమైన క్యాస్ట్ సర్టిఫికెట్లను డివిజన్లోని తహసిల్దార్లు త్వరితగతిన మంజూరు చేయవలసిందిగా ఆదేశించారు. అలాగే ప్రతినెల 30 వ తేదీన అందరూ తాసిల్దారులు సివిల్ రైట్స్ డే నిర్వహించాలని తెలిపారు ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైనటువంటి సభ్యులందరికీ ఆర్డిఓ చంద్రమోహన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో రష్మీ ఠాగూర్

ఉదయం ప్రతినిధి శ్రీకాళహస్తి మే 21




శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామివారిని బుధవారం తెలంగాణ మిస్ ఏసియా మరియు జాతీయ చేనేత అంబాసిడర్ రష్మీ ఠాగూర్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేశారు.దర్శనానంతరం మృత్యుంజయ సన్నిధిలో వేద పండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక తీర్థ ప్రసాదాలు అందజేశారు. రష్మీ ఠాగూర్ మాట్లాడుతూ చాలామంది భక్తులు తిరుమల దర్శనం అయిన తరువాత తప్పకుండా శ్రీకాళహస్తీశ్వరాలయంలో జరిగే రాహు కేతు పూజలకు మొగ్గు చూపుతున్నారని అనంతరం స్వామిని దర్శించుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తున్నాయని, రానున్న రోజుల్లో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం చాలా అద్భుతంగా అభివృద్ధి చెందుతుందని తెలియజేశారు. అదేవిధంగా సౌత్ ఇండియాలో మిస్ వరల్డ్ పోటీలు చాలా సంతోషమని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ కూడా మిస్ ఏసియా లాంటి పోటీలను ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ నిర్వహిస్తే చాలా బాగుంటుందని దాంతోపాటు ఏపీలో ఉండే అమ్మాయిలు కూడా మంచి అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. ప్రభుత్వానికి కూడా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలియజేశారు.

## "స్వచ్ఛ మైదుకూరు దిశగా చర్యలు "

**మున్సిపాలిటీ,పోలీసు అధికారుల స్పందనకు వందనాలు**



మైదుకూరు (బ్రహ్మంగారిమఠం ) ఉదయం ప్రతినిధి

మైదుకూరు మున్సిపాలిటీలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గారి చొరవతో మున్సిపాలిటీ ఆర్ డి గారి ఆదేశాల మేరకు పందులను నివారించేందుకు కార్యాచరణ మొదలైనదిమున్సిపాలిటీ పరిధిలోని పందుల యజమానులు పెంపకం దారుల తో సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి ,ఉపతహసీల్దార్ అమరేశ్వరి మెప్మా అధికారి కేజీయా జాస్మిన్ ఇతరఅధికారులు పాల్గొన్నారు ఈ ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూపందుల యజమానులు వారి పందులను తీసుకెళ్లాల్లి పందుల దొడ్డిలో ఉంచుకొని పెంచుకోవాలన్నారుపందుల యజమానులకు నోటీసులు జారీ చేస్తామన్నారు. రెవిన్యూ అధికారులు పందుల దొడ్డి కొరకు స్థలాలు మంజూరు చేస్తారని వారు తెలిపారుపందులను తీసుకెళ్లాలి అలా చేయని యెడల మున్సిపాలిటీ నే పందులను పట్టించి పందుల దొడ్లకు తరలిస్తామని యజమానులను హెచ్చరించారువచ్చేది వర్షాకాలం కావడంతో పందుల వల్ల ప్రజలు అనేక రోగాలు బారిన పడే అవకాశం ఉందని యజమానులు గ్రహించి పందులను దొడ్లకు తరలించు కోవాలని అలా జరగని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు

## బాధితులను ఆదుకోవడం కోసమే ముఖ్యమంత్రి సహాయ నిధి

ఉదయం న్యూస్ వనపర్తి



వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి బాధితులను ఆదుకోవడం కోసమే ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు.ఆయన బుదవారం జిల్లా కేంద్రంలోని కళ్యాణ సాయి ఫంక్షన్ హాల్ లో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన ఎనుముల సంధ్య 9,000, వంగూరు రాజేశ్వరి 11,000, దేవరశెట్టి వేదవతి 17,500, బత్తుల అనిత 25,000, ఆలేటి మౌనిక 14,000, ముచ్చర్ల ఈశ్వరమ్మ 20,000, కాడం సంజీవులు 12000,అస్కని ఉమామహేశ్వరి 14000 రూపాయల చెక్కులను అందజేశారు.ఇట్టి చెక్కులు అందేందుకు కృషి చేసిన బి . రాంచంద్రారెడ్డి కి వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావలి చిన్నోడు (బాలస్వామి),ఉపాధ్యక్షులు దాది రాములు, నాజా జిల్లా అధ్యక్షులు మందడి చిరంజీవి, ఎస్సీ సెల్ నాయకులు ఇందిరమ్మ కమిటీ మెంబర్ బాపనపల్లి రమేష్, బండమీది లక్ష్మన్న, పెద్దింటి నందీశ్వర్,అస్కని భగవంతు, మరియు బాధితులు పాల్గొన్నారు

## రాహుల్ గాంధీని నిందించి చేతకాని తనం బయట పెట్టుకున్నారు:

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్



భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆ మహనీయుడి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భం గా సీఎం రేవంత్ మాట్లాడుతూ. రాజీవ్ గాంధీని స్మరించు కోవడమంటే.. తీవ్రవాదం మీద పోరాటం చేయ డమేనని అన్నారు. ఆర్థిక సరళీకృత విధానాలకు మూలం రాజీవ్ గాంధీ పహల్గం ఘటన తర్వాత గాంధీ నీ 1971 లో పాకిస్తాన్ ను చెరపట్టిన ఇందిరాగాంధీని గుర్తు చేసుకున్నామని అన్నారు. పాకిస్తాన్ కి శాశ్వత గుణ పాటం చెప్పారు ఇందిరా గాంధీ.అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగిన పుడు అమెరికా మధ్య వర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని అజమాయిషీ అవసరం లేదని చెప్పారు.
పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దుర దృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గాడు.రాహుల్ గాంధీని నిందించి చేతగాని తనం బయట పెట్టుకున్నారు. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు. మీ గొప్పలు చెప్పుకోండి మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకోవాలని అన్నారు.గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు. వాళ్ళ గురించి ఏం మాట్లాడం దేశం ఇప్పుడు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

## మాచవరం ఎస్ఐగా ఎం. రోశయ్య బాధ్యతలు స్వీకరణ

మాచవరం, ఉదయం న్యూస్, మే 21:



మాచవరం పోలీస్ స్టేషన్ (ఎస్ హెచ్ ఓ) ఎస్ఐ గా ఎం. రోశయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. గుంటూరు రైల్వే పోలీస్ విభాగంలో పనిచేస్తూ పదోన్నతి పై మాచవరం ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు పని చేసిన కే. సతీష్ లాంగ్ లీవ్ పై వెళ్లారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మాట్లాడుతూ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నూతన ఎస్సై రోశయ్యను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగవతం చేయాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు...

వనపర్తి జిల్లా న్యూస్...



( నేడే బుధవారం) వనపర్తి జిల్లా కలెక్టర్ తన చాంబర్ లో రాజీవ్ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక పురోగతి పై అధికారులతో బేటీ అయ్యారు. రాజీవ్ యువ వికాసం కిందూ ఉద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు వనపర్తి జిల్లాకు మొత్తం126. 36 కోట్లు సబ్సిడీ రూపంలో మంజూరు కాగా28110 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో వనపర్తి నియోజవర్గానికి రూ?7203 కోట్లు మంజూరు కాగ15388 దరఖాస్తులు వచ్చాయి. మక్తల్ నియోజవర్గానికి సంబంధించి1400 కోట్లు మంజూరు కాగా3114 దరఖాస్తులు రావడం జరిగింది. దేవరకద్ర నియోజకవర్గంలో4334 మంది దరఖాస్తులు చేసుకోగా9.24 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి కొల్లాపూర్ నియోజవర్గానికి రూ?22.19 కోట్లు మంజూరు చెయ్యగా5274 దరఖాస్తులు వచ్చాయి. ఎస్సీ. ఎస్టీ. మైనారిటీ శాకలకువచ్చిన దరఖాస్తును క్షుణ్ణంగా తనిఖీ చేసి అర్హులైన లబ్ధిదారుల ఎంపీక మే చివర నాటికి పూర్తి చేయాలి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. వనపర్తి జిల్లా జడ్పీ సీఈఓ ఇంచార్జ్ లోకల్ బాడీ స్థానిక సంస్థల కలెక్టర్ యాదయ్య. పి డి ఆర్ డి ఓ ఉమాదేవి. బీసీ సంక్షేమ అధికారి ఇందిరా. ఎస్సీ కార్పొరేషన్ ఈ డి మల్లికార్జున్. మైనారిటీ కార్పొరేషన్ అధికారి అఫ్జల్ లో ద్దీన్. మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. తదితరులు ఉన్నారు....

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



# మైదుకూరులో నేడు ప్రముఖ రచయిత ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి వర్ధంతి సభ

మైదుకూరు ఉదయం ప్రతినిధి



మైదుకూరులోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో సుప్రసిద్ధ కథా రచయిత ,కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత ,ప్రముఖ విమర్శకులు ,బోధకులు, శ్రీ కేతు విశ్వనాథరెడ్డి రెండవ వర్ధంతి సభ ను గురువారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు రచయిత చరిత్రకారుడు భొమ్మి శెట్టి రమేష్ తెలిపారు. బుధవారం మైదుకూరు లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గురువారం ఉదయం 9 గంటలకు కేతు విశ్వనాథరెడ్డి వర్ధంతి సభ కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు .ఈ వర్ధంతి సభ కార్యక్రమానికి కడప జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలుగు భాషాభిమానులు కవులు ,రచయితలు ,చరిత్రకారులు ,మేధావులు, విద్యార్థులు ,పుర ప్రజలు ,పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని పుమిశెట్టి రమేష్ కోరారు.

# తప్పు... తప్పే.... ఎవరు చేసినా. బిజెపి నేత బి పి ప్రతాప్ రెడ్డి

మైదుకూరు ఉదయం ప్రతినిధి




తప్పు..తప్పేనని ...అది ఎవరు చేసినా తప్పు కిందికే వస్తుందని అందుకు నిదర్శనమే పైన కనపడుతున్న ( బోర్డు)నామ పలకం నిదర్శనమని మైదుకూరు బిజెపి నేత బిపి ప్రతాప్ రెడ్డి బుధవారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు.వైసిపి ప్రభుత్వం హయాంలో ఏర్పాటు చేసిన బోర్డు లో ఉన్న బొక్కాయిపల్లి అనే నామ పలకం ఏర్పాటు చేశారు అయితే ఆ ఊరి అసలు పేరు బక్కాయ పల్లి పేరులో దొర్లిన అక్షర దోషం వల్ల తప్పుడు అర్థాలు వచ్చే ఉద్దేశం ఉంది కాబట్టి అటువంటి నామఫలకాన్ని ఏర్పాటు చేసిన అప్పటి పాలకులను కానీ అధికారులను కానీ ఎందుకు శిక్షించకూడదని ఆయన పేర్కొన్నారు వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఆ గ్రామమంతా తమ పార్టీకి మద్దతుదారులుగా ఉన్నారని అయితే ఇలా తప్పడు నామఫలకం ఏర్పాటు చేయడం వల్ల వైసీపీ ప్రభుత్వం తమ మద్దతుదారులకు కానుకగా ఇచ్చారా లేక మరొకటిగా చెప్పాలా అని ఆయన వైసీపీ నాయకులను సూటిగా ప్రశ్నించారు ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు గుర్తించి ఆ నామ పలకాన్ని తొలగించి అదే ప్లేస్ లో అక్షర దోషం లేకుండా ఆ గ్రామం పేరు రాసి ఆ నామ పలకం ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు

# చలో సిద్దేశ్వరం...

ఈనెల 31న సంగమేశ్వరంలో జరిగే రైతు బహిరంగ సభను జయప్రదం చేయండి .
రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి రమణ పిలుపు

మైదుకూరు ఉదయం ప్రతినిధి



చలో సిద్దేశ్వరం లో భాగంగా ఈనెల 31వ తేదీన కర్నూలు జిల్లా సంగమేశ్వరం దగ్గర జరిగే రైతు ప్రజా బహిరంగ సభను విజయవంతం చేయాలని రైతు సేవా సమితి కడప జిల్లా అధ్యక్షులు ఏవి రమణ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం ప్రొద్దుటూరు వచ్చిన ఆయన చలో సిద్దేశ్వరం పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని రైతు సోదరులందరితోపాటు ,ముఖ్యంగా ప్రొద్దుటూరు నియోజకవర్గం రైతు సోదరులకు ,రైతు శ్రేయోభిలాషులకు ,రైతు సేవా సమితి కడప జిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గ సమితి కలిసి ఈరోజు వినతి చేయడం ఏమంటే అన్ని రంగాల్లో వెనుకబడిన రాయలసీమకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల శాఖల ద్వారా నిధులు కేటాయించి పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన హంద్రీనీవా, తెలుగు గంగా, గాలేరు ,నగరి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి వాటిని పూర్తిచేసి ఆయా ప్రాజెక్టుల కింద ఉండే ఆయకట్టు రైతులందరికీ సాగునీటి అందజేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. అలాగే కృష్ణా నది యాజమాన్య బోర్డు కార్యాలయాన్ని కర్నూలు పట్టణంలో ఏర్పాటు చేయాలి. జాతీయస్థాయిలో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు. కడపలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని అలాగే రాష్ట్ర స్థాయి విద్య ,వైద్య కళాశాలలను రాయలసీమ జిల్లాలలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పై సమస్యల పరిష్కారం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా ,పలు రైతు సంఘాల ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా సంగమేశ్వరం వద్ద సిద్దేశ్వరం ప్రజా ప్రాజెక్టు 9వ వార్షికోత్సవం సందర్భంగా జరిగే రైతు బహిరంగ సభలో ప్రొద్దుటూరు నియోజకవర్గ రైతులు, ప్రజలతో పాటు జిల్లాలోని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఏవి రమణ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అంటే అమరావతి పోలవరమే కాదు అందరి ప్రదేశ్ అనే నినాదాన్ని వినిపించాలన్నారు. ఈరోజు ప్రొద్దుటూరులో రైతు సేవా సమితి ఆధ్వర్యంలో ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శులు ఆవుల రఘు రాముడు, తోలమడుగు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# చెరువును తలపిస్తున్న కనుమ పోలేరమ్మ ప్రాంగణం

మైదుకూరు బ్రహ్మంగారిమఠం) ఉదయం ప్రతినిధి



గత రెండు రోజుల క్రితం కురిసిన చిన్నపాటి వర్షానికి కనుమ పోలేరమ్మ ప్రాంగణంలో నీరు చెరువును తలపిస్తోంది దీంతో కనుమ పోలేరమ్మకు మొక్కులు చెల్లించేందుకు జిల్లా నలుమూలల నుంచి కాకుండా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు ఆ ప్రాంగణంలో నీరు ఎక్కువగా ఉండటం వల్ల భక్తులు తీవ్ర అసౌకర్యా నీకి గురవుతున్నారు అంతేకాకుండా భూత భవిష్యత్ వర్తమాన కాలజ్ఞాని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని దర్శించుకునేందుకు కోసం రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పురుగు రాష్ట్రాలైన తమిళనాడు కర్ణాటక తెలంగాణ ఒరిస్సా తదితర రాష్ట్రాల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు కోసం ఇక్కడికి పెద్ద ఎత్తున తరలి వస్తుంటారు ఇక్కడికి విచ్చేసిన యాత్రికులు స్వామివారి నీ దర్శించుకున్న అనంతరం పో లేరమ్మ అమ్మవారిని దర్శనం కోసం పెద్ద ఎత్తున తరలివస్తుంటారు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ విధంగా వర్షపు నీరు నిలిచి ఉండటం వల్ల అవస్థలకు గురవుతున్నామని పలువురు భక్తాదులు చెప్పడం గమనారం అమ్మవారి ప్రాంగణం కాస్త గుంతగా ఉండటం వల్ల నీరు నిలుస్తుందని స్థానికులు చెప్పడంతో పాటు దానిపైన మరి కొంత ఎత్తు లేపినట్లైతే నీరు నిలవకుండా పోతుందని స్థానికులు చెప్పడం కోసం ఏది ఏమైనా దేవస్థానం యాజమాన్యం స్పందించి అమ్మవారి ప్రాంగణంలో నీరు నిలవకుండా కావలసిన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది

# వేసవి సెలవుల్లో తల్లి తండ్రులు పిల్లలను శ్రద్ధగా చూసుకోవాలి

కౌతాళం ఉదయం న్యూస్



వేసవి సెలవులు పిల్లలను తమ తల్లిదండ్రులు ఎంతో శ్రద్ధగా చూసుకోవాలని బావిళ్ల దగ్గర చెరువుల దగ్గర పంపించకుండా గ్రంథాలయము వైపు మళ్లించాలని విద్యార్థులకు పుస్తకాలు చదవడం ఒక మంచి లక్షణమని కౌతాళం గ్రంథాలయ అధికారిని మధులీల పేర్కొన్నారు. బుధవారం స్థానిక గ్రంథాలయంలో సమ్మర్ ఓరియెంటెడ్ కార్యక్రమంలో భాగంగా ఆటపాతాలు, పుస్తక పఠనం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠనం అనేది ఉన్నత చదువులకు దోహదపడుతుందన్నారు. విద్యార్థి దశ నుండి వివిధ రకాల కథలు పుస్తకాలు చదువుతూ ఉంటే ఎన్నో విషయాలు అర్థమవుతుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల చదువులపై శ్రద్ధ వహించాలన్నారు.

# షీటీమ్ భరోసా స్నేహిత సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించిన

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్



షీటీమ్ బృందం భరోసా సెంటర్ సిబ్బంది మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి సైబర్ నేరాల గురించి సామాజిక రుగ్మతల గురించి గ్రామాలలో ప్రజలు పనిచేస్తున్న ప్రదేశానికి వెళ్లి అవగాహన కల్పించడం జరుగుతుంది.గుడ్ టచ్, బాడ్ టచ్ గురించి పిల్లలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలిపిల్లల, మహిళల రక్షణకు మేమున్నామని పూర్తి నమ్మకం, భరోసా కల్పించాలి.పిల్లలతో వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకోవాలిహాట్ స్పాట్స్ రోజుకు మూడు నాలుగు సార్లు సందర్శించాలిహాట్స్పాట్స్ పై నిఘా మరింత పెంచాలి. మహిళలను పిల్లలను కావాలని ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మౌనం వీడి ధైర్యంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలి.ఒక్కసారి జీవితంలో తప్పక అడుగు వేస్తే జీవితం మొత్తం నాశనం అవుతుందని తెలిసే విధంగా అవగాహన కల్పించాలి
కొన్ని ఫోక్సో కేసుల వివరాలు యువతి యువకులకు ప్రజలకు తెలిపి అవగాహన కల్పించాలి. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ. షీటీమ్, భరోసా, స్నేహిత సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. షీటీమ్ సిబ్బంది మీ సహాయం కోరి వచ్చే మహిళలు పిల్లల పట్ల గోప్యత పాటించాలని సూచించారు. షీటీమ్స్ మరింత సిబ్బందిని కేటాయించాలని ఎస్బి ఇన్స్పెక్టర్కు సూచించారు. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ప్రజల రక్షణకు పోలీసులు ఇంకేమైనా చర్యలు తీసుకోవాలా అని అడిగి తెలుసుకోవాలని సూచించారు. స్కూళ్లకు కాలేజీలకు వెళ్లినప్పుడు పిల్లల యొక్క మానసిక పరిస్థితి గురించి అంచనా వేసి వారికి అర్థమయ్యే భాషలో మాట్లాడి వారి యొక్క బాగోగులు తెలుసుకోవాలని ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రవర్తిస్తున్న తీరును పిల్లలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. మహిళలకు, ఆడపిల్లలకు షీటీమ్ రక్షణ కల్పిస్తుందని భరోసా ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలి. స్కూల్ లలో కాలేజీలలో షీటీమ్ ప్రోగ్రాం అయిపోయిన తర్వాత సంబంధిత టీచర్లతో మరియు పిల్లలతో కాసేపు సరదాగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకోవాలి. సంబంధిత స్కూల్ టీచర్లు కూడా స్కూల్ కు వచ్చే అమ్మాయిలలో ఏమైనా ప్రవర్తనలో మార్పు వస్తే వెంటనే సంబంధిత షీటీమ్ సిబ్బందికి తెలియపరచాలి. వాట్సాప్ ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్ యూట్యూబ్ రీల్స్ తదితర సోషల్ మీడియాలను చూడకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. ప్రివెన్షన్ ఈజ్ బెటర్ దెన్. అమ్మాయిల విషయంలో ఏదైనా సంఘటన జరగకముందే సంఘటన జరగకుండా కౌన్సిలింగ్ చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. అమ్మాయిల మైండ్ సెట్ మారే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. యుక్త వయసులో తీసుకున్న నిర్ణయాలు భవిష్యత్తును అందాకారం లోకి నెట్టేస్తాయి. షీటీమ్ భరోసా సిబ్బంది అవగాహన కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు ఫోక్సో కేస్ స్టడీ లను తెలియపరచి అవగాహన కల్పించాలని సూచించారు. ఈవిటీజింగ్ జరిగే హాట్స్పాట్ వద్ద ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. ప్రతిరోజు స్కూల్లో కాలేజీలు తదితర ప్రాంతాలలో మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి మహిళల భద్రత గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.
షీటీమ్ జిల్లా నెంబర్, మరియు షీటీమ్ సిబ్బంది నెంబర్లు గ్రామాలలో, కాలేజీలు స్కూల్ ల వద్ద పిల్లలకు కనబడే విధంగా చిన్న చిన్న బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీధర్ గౌడ్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడు డివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్దిపేట భరోసా సెంటర్, సిబ్బంది, పాల్గొన్నారు.

# ఉగ్రవాద నిర్మూలనే మోదీ సర్కార్ లక్ష్యం:

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్




ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అంతమొందించాల్సిందే
పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చింది.
ఉగ్రవాద నిర్మూలనకు యుద్ధంలో పాల్గొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు
ఉగ్రవాద శిబిరాల ధ్వంసంతో దేశ సైనిక సత్తా ప్రపంచానికి తెలిసింది
కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు.
యాంటీ టెర్రరిజం డే ర్యాలీని ప్రారంభించిన కేంద్ర మంత్రి
ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని కేంద్ర హొంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. ఉగ్రవాద నిర్మూలన కోసం జరిగే యుద్ధంలో అవసరమైతే సామాన్య ప్రజలు కూడా పాల్గొనేందుకు సిద్ధ మయ్యారన్నారు. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి అక్కడి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘనత భారత సైన్యానిదేనన్నారు.
ఉగ్రవాద వ్యతిరేక దినం సందర్భంగా కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఏమన్నారంటే..
ప్రపంచంలో టెర్రరిజాన్ని అణిచివేసే శక్తి సామర్థ్యాలు భారత్ కు ఉన్నాయనే విషయాన్ని ప్రపంచమంతా గుర్తించింది. పెహల్గాం ఘటన అనంతరం భారత సైన్యం టెర్రరిస్టుల స్థావరాలను గుర్తించి ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన మన సైన్యం ధైర్య సాహసాలను చూశాం.
పాకిస్తాన్ టెర్రరిస్టులకు అడ్డాగా మారింది. టెర్రరిస్టులను ప్రోత్సహిస్తూ ఆ దేశం ఆర్థిక సాయం చేస్తోంది. నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి ఆ దేశంలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం జరిగింది. ముంబయి పేలుళ్లు, లుంబినీ పార్క్, గోకుల్ ఛాట్ పేలుళ్లు, మక్కా మసీదు పేలుళ్ల తరువాత దేశ ప్రజల్లో మార్పులు వచ్చాయి. అవసరమైతే దేశం పక్షాన టెర్రరిజంపై యుద్ధం చేసేందుకు సిద్ధంగా ఉండటం సంతోషకరం.
పాకిస్తాన్ భారత సరిహద్దు ప్రాంతాల్లో సామాన్య ప్రజలను, వారి ఆవాసాలను టార్గెట్ చేసి ధ్వంసం చేయాలనుకుంది. టెక్నాలజీని ఉపయోగించుకుని వాటిని తిప్పికొట్టిన ఘనత మన సైన్యానిదే. మోదీ నాయకత్వంలో అమిత్ షా సారధ్యంలో టెర్రరిజం ఏ రూపంలో అంతం చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. సామాన్య ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సైన్యానికి మద్దతుగా నిలవడం దేశ భక్తికి నిదర్శనం. చిన్నా పెద్దా ముసలి ముతక తేడా లేకుండా టెర్రరిజం అంతం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా మట్టుపెట్టాల్సిందే. ఇందులో మరో ఆలోచనే లేదు. యాంటీ టెర్రరిజం డే సందర్భంగా జిల్లా క్రికెట్ సంఘం వాళ్లు ముందుకొచ్చి ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉంది.

# జూన్‌లోనే 3 నెలల రేషన్ పంపిణీ చేయాలని కేంద్రం ఆదేశాలు..!!

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్




సాధ్యాసాధ్యాలపై రాష్ట్ర సర్కార్ కసరత్తు
5.25 లక్షల టన్నుల సన్నబియ్యం అవసరమని అంచనామిల్లింగ్ స్పీడప్ చేయాలని మిల్లర్లకు ఆదేశాలుహైదరాబాద్, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు మూడు నెలల రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలన్న కేంద్రం ఆదేశాలతో సివిల్సప్లై ఆఫీసర్లు రంగంలోకి దిగారు.వర్షాకాలంలో వరదలు, ఆహార ధాన్యాల నిల్వ, రవాణాలో ఇబ్బందుల నేపథ్యంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన రేషన్ కోటాను ఒకేసారి పంపిణీ చేయాలని అన్ని రాష్ట్రాల సివిల్ సప్లై ఆఫీసర్లకు కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ మంత్రిత్వశాఖ డిప్యూటీ డైరెక్టర్ రాహుల్‌సింగ్ లెటర్ రాశారు.
మే 31లోగా లబ్ధిదారులకు రేషన్అందించాలని, ఇందుకోసం ముందస్తు బియ్యం లిఫ్టింగ్, పంపిణీ ప్రక్రియలో ఎఫ్‌సీఐ గోడౌన్లలో తగినంత నిల్వలు ఉండేలా చూసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
5.25 లక్షల టన్నుల సన్నబియ్యం కావాలె:
రాష్ట్రంలో మే నెల కోటా రేషన్ బియ్యం పంపిణీ ప్రక్రియ పూర్తవుతున్న నేపథ్యంలో జూన్‌లో మూడు నెలల కోటాను విడుదల చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి తెలియజేసినట్లు సమాచారం. ఈ మేరకు మూడు నెలలకు కావాల్సిన సన్నబియ్యాన్ని సమకూర్చుకునేం దుకు సివిల్ సప్లై ఆఫీసర్లు కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా స్టేజ్ -1, స్టేజ్2 గోదాముల్లో మే నెల పంపిణీకి పోగా ఇంకా ఎన్ని టన్నుల బియ్యం నిల్వలు ఉన్నాయనే వివరాలు సేకరిస్తున్నారు.
వీటి ఆధారంగా జూన్, జులై, ఆగస్ట్ నెలలకు సంబంధించిన రేషన్ కోటాను జూన్‌లోనే పంపిణీ చేసేలా ప్రణాళిక తయారు చేస్తున్నారు. ప్రతినెలా 1.75 లక్షల టన్నుల బియ్యం అవసరమైన నేపథ్యంలో మూడు నెలలకు సంబంధించి సుమారు 5.25 లక్షల టన్నుల బియ్యం అవసరమవుతాయని భావిస్తున్నారు. రాష్ట్రంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కారణంగా గోడౌన్ల నుంచి సన్నబియ్యం నిల్వలను సమీకరించనున్నారు. ఈ క్రమంలోనే సన్న వడ్ల మిల్లింగ్ స్పీడప్ చేయాలని మిల్లర్లకు సివిల్ సప్లై ఆఫీసర్లు ఆదేశాలు జారీ చేశారు.

# పులివెందుల పై టిడిపి స్పెషల్ ఫోకస్.?

అమరావతి, ఉదయం న్యూస్

ప్రతిపక్ష నేత సొంత జిల్లాలో పసుపు జెండాలు రెపరెపలాడాల్సిందే విపక్ష నేత సొంత ఇలాకాలో మనబలమేంటో చూపించా ల్సిందే. ఆపోజిషన్ లీడర్ నట్టింట్లో సైకిల్ పవర్ ఏంటో సత్తా చాటాల్సిందే. ఇదీ టీడీపీ అధినేత అసలు వ్యూహమా? కడప మహానాడులో బాబు బిగ్ గీసిన స్కెచ్ ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయా? ఇంతకీ కూటమి అధి నేత విపక్ష నేత ఇలాకాలో వేసిన పొలిటికల్ స్కెచ్చేంటి? మహానాడు మ్యాని యలో ఏం జరగబోతోంది,
వైయస్సార్సీపి పార్టీ అధినేత వైఎస్ జగన్ సొంత జిల్లా కడప గడపలో అడుగుపెట్టి తన సత్తా చాటిన టీడీపీ.. ఇప్పుడు ఏకంగా తన నియోజకవర్గం పులివెందులలో అడుగు పెట్టి ఆ పార్టీ పునాదులు లేకుండా చేసేందుకు టీడీపీ అధినేత చంద్రబాబు రాజ కీయ వ్యూహాలకు మరింత పదును పెడుతున్నారట.
దీంతో కడప జిల్లా రాజకీ యాలు ఒక్కసారిగా వేడెక్కాయన్న టాక్ రాజకీయవర్గాల్లో విన్పిస్తోం ది. జగన్ సొంత నియోజ కవర్గం పులివెందులలో ఇప్పుడు టీడీపీ రీసౌండ్ చేస్తుందన్న వార్తలు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిగ్గా మారాయి. ఎందుకంటే వైఎస్సార్ అంటే పులివెందుల, పులివెందుల అంటే వైఎస్సార్ అన్న పేరు నేటికీ అక్కడ కొనసాగుతోంది.
కానీ తాజా పరిస్థితులు అందుకు భిన్నంగా మారు తున్నాయనే చర్చ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. 4 దశాబ్దాలుగా వైఎస్ ఫ్యామిలీ కంట్రోల్ లో నడుస్తున్న పులివెందులలో ఇప్పుడు పరిస్థితి కాస్త చేంజ్ కనబడుతోంది.



రాష్ట్రంలో ఏ పార్టీ అధికా రంలో ఉన్నా పులివెందుల ప్రజలు మాత్రం వైఎస్ ఫ్యామిలీ వెంటే నడిచారు. వైఎస్ వివేకానంద రెడ్డి మొదలుకొని వైఎస్సార్, వైఎస్ జగన్, వైఎస్ అవినాష్ రెడ్డి కేవలం వైఎస్ ఫ్యామిలీని సపోర్ట్ చేస్తున్న జనం ఇప్పుడు ఒక్కసారిగా మార్పుకోసం చూస్తున్నట్టు జోరుగా ప్రచారం జరుగుతోంది. వైఎస్ వివేకా మృతి తర్వాత పులివెందు లలో చాలా మార్పులు వచ్చాయట. ఆయన మరణం తర్వాత వైసీపీ ఏపీలో అధికారాన్ని కోల్పోయింది.
వైఎస్ వివేక మరణం తర్వాత కడప జిల్లాలోనే కాదు, జగన్ సొంత నియో జకవర్గం పులివెందుల ప్రజల్లో కూడా మార్పు మొదలైందట. మార్పు కావాలంటూ కోరుకుంటున్న జనం ఆ దిశగా అడుగులు వేస్తున్నారట. సరిగ్గా ఇదే అవకాశాన్ని అందిపుచ్చు కున్న కూటమి పులివెందు లపై స్పెషల్ ఫోకస్ పెంచిందట కూటమి సర్కార్.
జగన్ సొంత ఇలాకాలో ఫ్యాన్ పార్టీని దెబ్బకొట్టి సైకిల్ పవర్ ఏంటో చూపించాలన్న ఆలోచనతో టీడీపీ అధినేత చంద్రబాబు సరికొత్త పొలిటికల్ స్కెచ్ వేశారని సమాచారం. 2019 ఎన్నికల్లో అధికా రంలోకి వచ్చిన జగన్, టీడీపీ అధినేత చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో తన పవర్ చూపించాడు.
ఇప్పుడు చంద్రబాబు కూడా అలాంటి మైండ్ గేమ్ నే మొదలు పెట్టి పులివెందుల పై ఫోకస్ పెట్టారట. ఇప్పటికే పులివెందుల నుంచి ఎమ్మెల్సీని గెలిపిం చుకొని ఉపు మీదున్న పార్టీలోకి మరింత మంది లీడర్లను కడప వేదికగా ఆహ్వానించడానికి రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పులివెందుల మున్సిపాలిటీలో ఇద్దరు కౌన్సిలర్లు పార్టీ మార గా, మరి కొంతమంది కూడా అదే దారిలో ఉన్నట్లు టాక్ విన్పిస్తోంది.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం





## రెడింగ్టన్‌లో ఐఫోన్16పై ఆఫర్లు

దేశవ్యాప్తంగా యాపిల్ ఫోన్లను విక్రయిస్తున్న రెడింగ్టన్.. ఐఫోన్లపై భారీ రాయితీ కల్పిస్తున్నది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన ఐఫోన్ 16ఈపై పలు బ్యాంకుల కార్డులపై రూ.4 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. దేశవ్యాప్తంగా యాపిల్ ఫోన్లను విక్రయిస్తున్న రెడింగ్టన్.. ఐఫోన్లపై భారీ రాయితీ కల్పిస్తున్నది. ఇటీవల మార్కెట్లోకి విడుదల చేసిన ఐఫోన్ 16ఈపై పలు బ్యాంకుల కార్డులపై రూ.4 వేల వరకు ఇన్‌స్టంట్ క్యాష్‌బ్యాక్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్, ఎస్బీఐ బ్యాంకులకు చెందిన క్రెడిట్ కార్డులతో కొనుగోలు చేసిన వారికీ ఈ ప్రత్యేక ఆఫర్ వర్తించనున్నది. అలాగే రూ.6 వేల వరకు ఎక్సేంజ్ బోనస్ పొందవచ్చును.

## ఆర్థిక వ్యవస్థకు కొత్త సవాళ్లు



వ్యక్తిగత, క్రెడిట్ కార్డ్, విద్యార్థి తదితర తాకట్టు లేని రుణాలు పెరుగుతుండటం, క్యాపిటల్ మార్కెట్లలో ఉత్సాహంగా నడుస్తున్న ఊహాజనిత డెరివేటివ్స్ ట్రేడింగ్‌లు ఆర్థిక వ్యవస్థకు కొత్త సవాళ్లను తెచ్చిపెడుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) డిప్యూటీ గవర్నర్ ఎం రాజేశ్వర్ రావు ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు. వ్యక్తిగత, క్రెడిట్ కార్డ్, విద్యార్థి తదితర తాకట్టులేని రుణాలు పెరుగుతుండటం, క్యాపిటల్ మార్కెట్లలో ఉత్సాహంగా నడుస్తున్న ఊహాజనిత డెరివేటివ్స్ ట్రేడింగ్‌లు ఆర్థిక వ్యవస్థకు కొత్త సవాళ్లను తెచ్చిపెడుతున్నాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) డిప్యూటీ గవర్నర్ ఎం రాజేశ్వర్ రావు ఒకింత ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో వేగంగా విస్తరిస్తున్న డిజిటల్ ఎకానమీతో అవకాశాలూ.. ఇబ్బందులూ రెండూ ఉన్నాయన్నారు. శుక్రవారం ఇక్కడ సూక్ష్మ ఆర్థిక, బ్యాంకింగ్, ఫైనాన్స్ అంశాలపై ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) కోజికోడ్, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సంయుక్తంగా నిర్వహించిన సదస్సులో రావు పాల్గొన్నారు. మాట్లాడుతూ.. స్వల్పకాలిక లాభాలపై ఉత్సుకత.. వ్యక్తుల్లో దీర్ఘకాలిక ఆర్థిక భద్రతను కనుమరుగయ్యేలా చేస్తున్నదన్నారు. అందుకే ఆర్థిక సంస్థలు రుణాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉండకూడదని, కస్టమర్లకూ ఆర్థికపరమైన విషయాల్లో ఉన్న రిస్కులను తెలియజేసి.. వారిలో అవగాహనను పెంచాలని సూచించారు. మోసాల నుంచి వినియోగదారులను రక్షించడంలో ఆర్థిక అక్షరాస్యతే కీలకమన్నారు.

## కియా సెల్టోస్ 2025 వెర్షన్



సరికొత్త సెల్టోస్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది కియా ఇండియా. పాతదాంతో పోలిస్తే ఈ నయా వెర్షన్‌ను భారీ మార్పులు చేసినట్లు, ముఖ్యంగా టెక్నాలజీ పరంగా యువతను ఆకట్టుకునే విధంగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

సరికొత్త సెల్టోస్‌ను దేశీయ మార్కెట్‌కు పరిచయం చేసింది కియా ఇండియా. పాతదాంతో పోలిస్తే ఈ నయా వెర్షన్‌ను భారీ మార్పులు చేసినట్లు, ముఖ్యంగా టెక్నాలజీ పరంగా యువతను ఆకట్టుకునే విధంగా డిజైన్ చేసినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కారు రూ.11.13 లక్షల నుంచి రూ.20.5 లక్షల లోపు ధరల శ్రేణిలో లభించనున్నది. ఎనిమిది అంగుళాల ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్, ఎల్ఈడీ హెడ్‌లైట్స్, ఎల్ఈడీ ఫాగ్ ల్యాంప్స్, గ్లాస్ బ్లాక్ ఎక్స్‌టీరియర్, ఆరు స్పీకర్ ఆడియో సిస్టమ్, స్టీరింగ్-మౌంటెడ్ కంట్రోల్స్, టైప్-సీ చార్జింగ్ పోర్ట్, రియర్ ఏసీ వెంట్స్, 1.5 లీటర్ల పెట్రోల్, టర్బో పెట్రోల్, టర్బో డీజిల్ ఇంజిన్‌తో తయారు చేసింది.

## గ్రాన్యూల్స్ చేతికి స్విస్ సంస్థ

రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం గ్రాన్యూల్స్ ఇండియా దూకుడు పెంచింది. కాంట్రాక్స్ రీసర్చ్-డెవలప్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్(సీడీఎంవో) విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన సెన్న్ కెమికల్స్ ఏజీని కొనుగోలు చేసింది. రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా దిగ్గజం గ్రాన్యూల్స్ ఇండియా దూకుడు పెంచింది. కాంట్రాక్స్ రీసర్చ్-డెవలప్‌మెంట్ అండ్ మానుఫ్యాక్చరింగ్(సీడీఎంవో) విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి స్విట్జర్లాండ్‌కు చెందిన సెన్న్ కెమికల్స్ ఏజీని కొనుగోలు చేసింది. ఒప్పందం విలువ స్విట్జర్లాండ్‌కు చెందిన కరెన్సీ సీహెచ్ఎఫ్ 20 మిలియన్లు. మన కరెన్సీలో రూ.192 కోట్లకు పైమాటే. అంతర్జాతీయ కస్టమర్లను ఆకట్టుకోవడానికి, సీడీఎంవో సేవలను మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కొనుగోలు జరిపినట్లు కంపెనీ సీఎండీ కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కొనుగోలు ఒప్పందం ఈ ఏడాది తొలి అర్థభాగం నాటికి పూర్తికాగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న థెరపెటిక్స్ సెగ్మెంట్‌తోపాటు సీడీఎంవో విభాగంలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోనున్నట్లు ప్రకటించారు. చికిత్సా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆవిష్కరణలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు.

## నల్లమల అడవిలో బండరాయిపై వింత రాతలు

**పరిశీలించగా వెలుగులోకి ఆశ్చర్యకర విషయాలు**

**దోర్నాల, ఉదయం న్యూస్, మే 21:**

ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా దోర్నాల గ్రామ సమీపంలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఓ బండ రాయిపై చెక్కిన తెలుగు శాసనం వెలుగులోకి వచ్చింది. ఈ శాసనం స్వచ్ఛమైన తెలుగు భాషలో వ్రాయబడింది. చెంచులు ఈ శాసనాన్ని గుర్తించి ఫోటోలు తీయడంతో, వీటిని పరిశీలనకు పంపగా ఆసక్తికర విషయాలు వెలుగులోకి వచ్చాయి.ప్రకాశం జిల్లా డోర్నాల గ్రామానికి సమీపంలో ఉన్న నల్లమల అడవిలో ఓ చెట్టు కింద నంది విగ్రహం, కొన్ని పెద్ద పెద్ద బండరాళ్ళు ఉన్నాయి. అడవిలో తిరుగుతున్న చెంచు గిరిజనులు వీటిని చూశారు. ఓ రాయిపై ఏవో అక్షరాలు చెక్కి ఉండటాన్ని గమనించి ఫోటోలు తీశారు. వాటిని సోషల్ మీడియాలో పెట్టి ఇవేంటో చెప్పుకోండి చూద్దాం..? అంటూ పజిల్ విసిరారు. సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన ఈ ఫోటోలను చారిత్రక పరిశోధకులు తురిమెళ్ళ శ్రీనివాస ప్రసాద్ చూసి వీటిని రాజుల కాలంలో రాతిపై చెక్కిన శాసనాలుగా గుర్తించారు. ఈ రాయిపై చెక్కిన అక్షరాలు శ్రీకృష్ణ దేవరాయలు కాలం నాటి లిపిగా గుర్తించారు. ఈ ఫోటోలను భారత పురావస్తు అధికారులకు పంపించారు. అక్కడ వాటిని పరిశీలించి, ఇవి 1518 సంవత్సరం నాటివని నిర్ధారించారు. విజయనగరాన్ని పరిపాలించిన శ్రీ కృష్ణ దేవరాయల కాలంలో శ్రీశైలంలో నిత్య పూజలతో అంగరంగ వైభవంగా అలరారు



తుండేది. పూర్వం శ్రీశైలం వెళ్లాలంటే కాలి నడకన పోవాల్సిందే. దట్టమైన నల్లమల అడవిలో క్రూర మృగాలతో సావాసం చేస్తూ రాత్రింబవళ్లు నడుచుకుంటూ యాత్రికులు శ్రీ పర్వతం చేరే వాళ్ళు. ఆ సమయంలో గుంపులు గుంపులుగా వెళ్లే భక్తులకు ఆహారం నీరు అంతగా లభించేది కాదు. ఆహార పదార్థాలన్నీ మూటలు కట్టుకుని తీసుకుని వెళ్లేవారు. కానీ నీరు మాత్రం దొరికేది కాదు. ఆ సమయంలో చాలా మంది వీర శైవ భక్తులు పుణ్యం కోసం బాటసారులకు సహాయం చేసేవారు. బావులు త్రవ్వించడం, సత్రాలు నిర్మించడం, జంతువుల బారి నుంచి రక్షించడం, దారి దోపిడీ దొంగల నుంచి కాపాడటం వంటివి చేసే వారు. అలా ఓ మహానుభావుడు ఓ బావి తవ్వించి అక్కడ ఒక శాసనం వేయించాడు. అదే ఇప్పుడు గిరిజనులు గుర్తించి వెలుగులోకి తీసుకువచ్చారు.

**శాసనంలో ఏముంది...**

శక సంవత్సరం 1440 (క్రీ.శ. 1518)లో ఈ శాసనం లిఖించ బడింది. జ్ఞానంలో ధనవంతుడు, సిద్ధ భిక్షావృత్తి అయ్య వారి శిష్యులు కెమిదేవుని ఇమ్మడి లింగయ్య గారి స్నేహితుడు వెలగా పార్వతి నాయిని ఈ శాసనం వేయించారు. శ్రీశైల స్వామి వారికి, తమ గురువులు

కెమిదేవుని వారికి, తమ స్వామి ఇమ్మడి లింగయ్య గారికి, తన తల్లిదండ్రులు తమ్మినేని సిద్దమ్మకు, తన పెద్ద భార్య యెల్లమ్మకు పుణ్యంగా

శ్రీశైలం కాలి బాటన వెళ్లే భక్తుల కొరకు బావి త్రవించారు. దాని చుట్టూ కలజు (అరుగు) కట్టించి ఈ పరిసరాల్లో లభించే నిధి, నిక్షేపాలు మొత్తం శ్రీశైలం శ్రీ మల్లికార్జున స్వామి వార్లకు అంకితం చేస్తున్నట్టు లిఖించారు. శ్రీపర్వత మల్లికార్జున దేవుని సేవకు వచ్చే వారి కోసం బావులు, సత్రాలు నిర్మించడం ఆనాటి కాలంలో పుణ్యంగా భావిస్తారు.

## ఉగ్రవాద నిర్మూలనే మోదీ సర్కార్ లక్ష్యం

**బద్వేలు ఉదయం ప్రతినిధి**

ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా అంతమొందించాల్సిందేపెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చింది.
ఉగ్రవాద నిర్మూలనకు యుద్ధంలో పాల్గొనేందుకు ప్రజలు సిద్ధమయ్యారు
ఉగ్రవాద శిబిరాల ధ్వంసంతో దేశ సైనిక సత్తా ప్రపంచానికి తెలిసింది అని కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు
ఉగ్రవాదాన్ని సమూలంగా నిర్మూలించడమే నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తోందని ఆయన అన్నారు. పెహల్గాం ఘటన తరువాత దేశ ప్రజల్లో చాలా మార్పు వచ్చిందన్నారు. ఉగ్రవాద నిర్మూలన కోసం జరిగే యుద్ధంలో అవసరమైతే సామాన్య ప్రజలు కూడా పాల్గొనేందుకు సిద్ధ మయ్యారన్నారు. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి అక్కడి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘనత భారత సైన్యానిదేనన్నారు..ప్రపంచంలో టెర్రరిజాన్ని అణిచివేసే శక్తి సామర్థ్యాలు భారత్ కు ఉన్నాయనే విషయాన్ని ప్రపంచమంతా గుర్తించింది. పెహల్గాం ఘటన అనంతరం భారత సైన్యం టెర్రరిస్టుల స్థావరాలను గుర్తించి ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన మన సైన్యం ధైర్య సాహసాలను చూశాం.పాకిస్తాన్ టెర్రరిస్టులకు అడ్డాగా మారింది. టెర్రరిస్టులను ప్రోత్సహిస్తూ ఆ దేశం ఆర్థిక సాయం చేస్తోంది. నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి ఆ దేశంలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం జరిగింది. ముంబయి పేలుళ్లు, లుంబినీ పార్క్, గోకుల్ ఛాట్ పేలుళ్లు, మక్కా మసీదు పేలుళ్ల తరువాత దేశ ప్రజల్లో మార్పులు వచ్చాయి. అవసరమైతే దేశం పక్షాన టెర్రరిజంపై యుద్ధం చేసేందుకు సిద్దంగా ఉండటం సంతోషకరం.
పాకిస్తాన్ భారత సరిహద్దు ప్రాంతాల్లో సామాన్య ప్రజలను, వారి ఆవాసాలను టార్గెట్ చేసి ధ్వంసం చేయాలనుకుంది. టెక్నాలజీని ఉపయోగించుకుని వాటిని తిప్పికొట్టిన ఘనత మన సైన్యానిదే. మోదీ నాయకత్వంలో అమిత్ షా సారధ్యంలో టెర్రరిజం ఏ రూపంలో అంతం చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. సామాన్య ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సైన్యానికి మద్దతుగా నిలవడం దేశ భక్తికి నిదర్శనం. చిన్నా పెద్దా ముసలి ముతక తేడా లేకుండా టెర్రరిజం అంతం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా మట్టుపెట్టాల్సిందే. ఇందులో మరో ఆలోచన లేదని సూర్యనారాయణ రెడ్డి తెలిపారు



## ముక్కులో వేలు పెట్టుకుని ట్రంప్‌కు ముచ్చెమటలు పట్టించిన మస్క్ కుమారుడు..



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఎవరికీ భయపడరు. ఆయనే అందరినీ భయపెడుతుంటారు. ఇదంతా మనకు తెలిసిందే. కానీ తాజాగా ఆయన్నే భయపెట్టాడు టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కుమారుడు. ముఖ్యంగా ముక్కులో వేలు పెట్టుకుని మరీ ఈ నాలుగేళ్ల బుడతడు ట్రంపునకు ముచ్చెమటలు పట్టించాడు. దెబ్బకు యూఎస్ అధ్యక్షుడు క్వీన్ విక్టోరియా బహుమతిగా ఇచ్చిన.. 145 ఏళ్ల నాటి పురాతన రెజల్యూట్ డెస్క్‌ను తీసేయించినట్లు తెలుస్తోంది. ట్రంప్ ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక కథ ఇదేనా మరేదైనాఉందాఇప్పుడు తెలుసుకుందాం.

అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురించి అందరికీ తెలిసిందే. ఏమాత్రం భయం, బెరుకు లేకుండా అందరినీ భయపెట్టే ఈయన్నే తాజాగా మస్క్ కుమారుడు భయపెట్టినట్లు తెలుస్తోంది. కేవలం ముక్కులో వేలు పెట్టుకునే ట్రంపునకు మచ్చెమటలు పట్టించినట్లు అర్థం అవుతుంది. దీంతో భయంతో అల్లాడిపోయిన ట్రంప్.. క్వీన్ విక్టోరియా బహుమతిగా ఇచ్చిన 145 ఏళ్ల నాటి పురాతన రెజల్యూట్ డెస్క్‌ను మార్చేశారట. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్ అవుతుండగా.. అసలు మస్క్ కుమారుడు అంతగా ఏం చేశాడో తెలుసుకోవాలని చూస్తు న్నారు.

టెస్లా, ఎక్స్ అధినేత, ప్రపంచ కుబేరుడు అయిన ఎలాన్ మస్క్ ఇటీవలే తన నాలుగేళ్ల కుమారుడితో కలిసి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కలిసిన విషయం అందరికీ తెలిసిందే. వైట్ హౌస్‌లోని ఓవల్ ఆఫీసులో వీరిద్దరూ ఓ సమావేశంలో పాల్గొన్నారు. అయితే ఈక్రమంలోనే మస్క్ కుమారుడు లిటిల్ ఎక్స్ అక్కడ తెగ అల్లరి చేశాడు. ఒక్కచోట కూర్చుకుండా అటూ ఇటూ తిరుగుతూ అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా మస్క్ తలపైకి ఎక్కి కూర్చుని మరింత సందడి చేశాడు. ఇదంతా మనకు తెలిసిందే కాగా.. ఒకానొక క్షణంలో డొనాల్డ్ ట్రంప్ పక్కనే నిల్చుని ముక్కులో వేలు పెట్టుకున్నాడు. ఆపై దాన్ని తీసి డెస్క్‌పై రాశాడు. దీన్ని గమనించిన ట్రంప్.. ఆ చేష్టలకు భయపడిపోయినట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే తాజాగా ఆ డెస్క్‌ను తన ఆఫీసు నుంచి తొలగించాడని పలు మీడియా కథనాలు వివరిస్తున్నాయి. అయితే డెస్క్‌ను మారుస్తున్నట్లు ట్రంప్ ట్రూత్ ద్వారా పోస్టు చేసి మరీ చెప్పాడు. ముఖ్యంగా ఓవల్ ఆఫీసులోని 145 ఏళ్ల నాటి పురాతన రెజల్యూట్ డెస్క్‌ను తీసేయించానని చెప్పుకొచ్చారు. దాని స్థానంలో సీఅండ్ఓ డెస్క్‌ను పెట్టించినట్లు వివరించారు. అలాగే ఇది తాత్కాలికం మాత్రమేనని చెప్పారు. శ్వేతసౌధంలోని 7 డెస్కుల్లో ఏదో ఒకదాన్ని ఎంచుకునే అవకాశం అధ్యక్షుడికి ఉంటుందని.. ఈ సీఅండ్ఓ డెస్క్‌ను గతంలో జార్జ్ బుష్, మరికొందరు అధ్యక్షులు వాడారన్నారు. ఇప్పటి వరకు ఇక్కడున్న రెజల్యూట్ డెస్క్‌ను మరమ్మతుల కోసం పంపించామన్నారు. అది చాలా అత్యవసరం అని చెప్పగా.. మస్క్ కుమారుడు చేసిన చేష్టల వల్లే ట్రంప్ దీన్ని మార్చారని అంతా భావిస్తున్నారు. ముఖ్యంగా ట్రంప్ చాలా శుభ్రతను పాటిస్తారని.. కానీ ఇటీవలే మస్క్ కుమారుడు చేసిన పనుల వల్లే ఈ టేబుల్ మార్చారంటూ పెద్ద ఎత్తున కథనాలు వస్తున్నాయి. మరి దీనిపై అటు ట్రంప్, ఇటు మస్క్ ఎలా స్పందిస్తారో చూడాలి.

> **మస్క్ కుమారుడు లిటిల్ ఎక్స్ అక్కడ తెగ అల్లరి చేశాడు. ఒక్కచోట కూర్చుకుండా అటూ ఇటూ తిరుగుతూ అందరి దృష్టిని ఆకర్షించాడు. ముఖ్యంగా మస్క్ తలపైకి ఎక్కి కూర్చుని మరింత సందడి చేశాడు.**

# జర్నలిస్టుల సంక్షేమానికి వైద్యుల కృషి అభినయం

**ఏపీయూడబ్ల్యూజే, ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏ జర్నలిస్టుల వైద్య శిబిరానికి విశేష స్పందన**

**ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామ సుబ్బారెడ్డి**




**బద్వేలు ఉదయం ప్రతినిధి**

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని పాత్రికేయులకు వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పల్లేటి రామసుబ్బారెడ్డి అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏపీయూడబ్ల్యూజే, ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉరుకుల, పరుగుల జీవితంలో జర్నలిస్టులు ఆరోగ్యాన్ని పట్టించుకోకుండా సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఇటువంటి నేపథ్యంలో వృత్తి పరంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా వైద్య సేవలు చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా పాత్రికేయుల సంక్షేమం కోసం హాస్పిటల్ సూపర్డెంట్ నాగేశ్వర్ రాజు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య సేవలను అందించేందుకు ముందుకు రావడం అభినందించదగ్గ విషయం అన్నారు. పాత్రికేయులు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నటువంటి సమస్యలను గుర్తించి ముందుగా వైద్యుల దృష్టికి తీసుకువెళ్లి వారికి కొంత సమయం ఇవ్వాలన్నారు. ఆ సమయంలో వారు పట్టించుకోకపోతే సమస్యలపై పత్రికలో రాయాలని కోరారు. వైద్యో నారాయణ హరి అనే సూక్తికి వైద్యులు కట్టుబడి ఉంటారన్నారు. ఎక్కడో కొంతమంది చేస్తున్న తప్పులను ఎత్తి చూపడం సరైనది కాదన్నారు. ముఖ్యంగా పాత్రికేయులు, వైద్యులు సన్నిహితంగా ఉంటే సమస్యలు వచ్చేందుకు అవకాశం ఉండదన్నారు. దీంతోపాటు జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్ట్ హెల్త్ స్కీం అమలు చేయడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్ట్ ఏడాదికి 1250 రూపాయలు చెల్లిస్తే రెండు లక్షల వరకు వైద్య సేవలను పొందవచ్చు అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతేకాకుండా జర్నలిస్టుల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే అలుపెరగని పోరాటాలను చేయడం జరుగుతుందన్నారు. అనంతరం సూపర్డెంట్ నాగేశ్వర్ రాజు మాట్లాడుతూ పాత్రికేయులు వృత్తి తో పాటు ఆరోగ్యంపై కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఇటీవల హాస్పిటల్ కు వచ్చిన కొంతమంది జర్నలిస్టుల రిపోర్టులను పరిశీలించడం జరిగింది అన్నారు. కొంతమేరకు రిపోర్టులు తేడాగా వచ్చాయన్నారు. వారి సంక్షేమం కోసం ఏపీయూడబ్ల్యూజే, రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. ఈ వైద్య శిబిరంలో జర్నలిస్టులకు గుండె, కిడ్నీలు, రక్త పరీక్షలు వీటితోపాటు మరికొన్ని పరీక్షలు నిర్వహించమన్నారు. చాలామందికి వారు చేసే వృత్తిలో ఒత్తిడికి గురవుతున్నట్లు రిపోర్టులు వచ్చాయన్నారు. వారి సంక్షేమం కోసం ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. అంతకుముందు వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి రామ సుబ్బారెడ్డికి హాస్పిటల్స్ సూపర్డెంట్ శాలవాతో ఘనంగా సత్కరించారు. అడిగిన వెంటనే జర్నలిస్టులకు వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు ఏపీయూడబ్ల్యూజే, రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎం డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ హబీబ్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, తాలూకా అధ్యక్షులు ఐసి వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు సుబ్బ నరసింహులు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, ఉపాధ్యక్షులు శివయ్య నాయుడు,

ఓబులేసు, కోశాధికారి సునీల్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా సంయుక్త కార్యదర్శి తుపాకుల సురేష్ బాబు, జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి గణేష్,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కళ్యాణ్,
తాలూకా కోశాధికారి పాలెంపల్లి కార్తీక్, జిల్లా కార్యవర్గ సభ్యులు మండ్ల శ్రీహరి, సీనియర్ జర్నలిస్టులు దార్ల శ్రీనివాస్ ఆచారి, మల్లికార్జున, జర్నలిస్టులు సురేంద్ర, ప్రశాంత్, డేవిడ్, ఇరువురి శివయ్య, మధు, నరసింహ, చామంచి వెంకటసుబ్బయ్య, దుర్గయ్య, ప్రసాద్, అనిల్, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**వైద్య శిబిరం విజయవంతం..**

జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏపీయూడబ్ల్యూజే, రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్డెంట్ నాగేశ్వర్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో రాజంపేట, నందలూరు, పెనగలూరు, పుల్లంపేట, ఓబులవారిపల్లి, రైల్వే కోడూరు మండలాల నుండి వర్కింగ్ జర్నలిస్టులు సుమారు 100 మందికి పైగా వైద్య శిబిరంలో పాల్గొన్నారు. గుండె, కిడ్నీలు, షుగర్ వీటితోపాటు మరి కన్నిటికి వైద్య పరీక్షలు చేసుకుని వైద్యుల సూచనలు, సలహాలు తీసుకున్నారు.

# ఈ పేస్టుతో దంతాలు తెల్లగా మారతాయుట..







దంతాల ఆరోగ్యాన్ని కాపాడడంలో టూత్‌పేస్ట్ కీ రోల్ పోషిస్తుంది. దీని కోసం కాస్ట్లీ టూత్ పేస్ట్, పౌడర్ వంటివి వాడాల్సిన పనిలేదు. దంతాల సమస్య రాకుండా ఉండేందుకు మళ్ళీ డెంటల్ హాస్పిటల్స్కి వెళ్తాం. దంతాలు స్ట్రాంగ్, హెల్దీగా ఉండాలంటే దానికి కొన్ని టిప్స్ పాటించాలి. ఈ మధ్యకాలంలో వచ్చే టూత్‌పేస్టులు, పౌడర్స్ కెమికల్స్‌తో తయారవుతున్నాయి. వీటి బదులు ఇంట్లోనే మనం నేచురల్‌గా పేస్ట్, పౌడర్స్ తయారు చేయొచ్చు. అదెలానో తెలుసుకోండి.

కావాల్సిన పదార్థాలు.. ఈ పౌడర్ తయారు చేసేందుకు మూడు పదార్థాలు అవసరం. అవి పటిక, లవంగాలు, బేకింగ్ సోడా కావాలి. వీటితో పేస్టుని ఈజీగా తయారు చేయొచ్చు.


తయారీ విధానం.. ముందుగా పాన్ పెట్టి వేడి చేయాలి. ఇందులో పటిక వేసి వేడి చేయాలి. ఇది కరగనివ్వాలి. ఇప్పుడు దీనిని మిక్సీ జార్‌లో వేయాలి. పాన్‌లో ఆరు నుంచి ఎనిమిది లవంగాలు వేసి వేయించాలి. వీటిని గ్రైండర్‌లో వేసి రెండింటినీ మెత్తగా మిక్సీ పట్టాలి. ఇప్పుడు ఈ మిశ్రమంలో రెండు టేబుల్ స్పూన్ల బేకింగ్ సోడా వేసి కలపాలి. దీనిని జార్‌లో స్టోర్ చేసి వాడుకోవచ్చు.

ఈ టూత్‌పేస్టుతో లాభాలు.. ఈ పేస్టుని వాడడం వల్ల క్యావిటీస్ తగ్గుతాయి. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. దీంతో పళ్ళు తోమితే క్యావిటీస్ తగ్గుతాయి. దంతాల చుట్టూ ఉండే చిగుళ్ళు గట్టి పడతాయి.

చిగుళ్ళ రక్తస్రావం.. ఈ టూత్ పౌడర్ వాడితే చిగుళ్ళ నుండి రక్తస్రావం తగ్గుతుంది. ఎందుకంటే ఇందులో వాడే హీలింగ్ గుణాలు, లవంగాలు దంతాలను బలంగా మారుస్తాయి.

దంతాల తెలుపు.. చాలా మందికి దంతాల పసుపు రంగులోకి మారతాయి. మనం తినే ఆహారం కారణంగా పళ్ళు పసుపు రంగులోకి మారతాయి. అలాంటి సమస్యని దూరం చేసేందుకు బేకింగ్ సోడా దంతాలను తెల్లగా మారుస్తాయి. వీటితో పాటు.. ఈ పేస్టుని వాడడం వల్ల మన దంతాల్లో పేరుకుపోయిన సూక్ష్మక్రిములని దూరం చేసి నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బేకింగ్ సోడా నురగని తీసుకొస్తుంది. అందుకే ఈ పేస్టుని వాడొచ్చు. దీని వల్ల దంతాలలో ఉన్న సూక్ష్మ క్రిములు దూరమవుతాయి. ఈ పేస్టులో లవంగాల గుణాలు ఉన్నాయి. కాబట్టి, బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్ఫెక్షన్‌ని దూరం చేసే యాంటీ సెప్టిక్‌గా పనిచేస్తాయి. ఈ కారణంగానే చాలా బ్రాండెడ్ టూత్‌పేస్టు, మౌత్ వాషెస్‌లో లవంగాలు వాడతారు. మీరు ఎప్పుడు ఫుడ్ తిన్నా ఉదయం, సాయంత్రం రెండు సార్లు పళ్ళు తోమడం అలవాటు చేసుకోండి. దీంతో మీ దంతాలు క్లీన్ అవుతాయి. దంతాలు పసుపు రంగులోకి మారకుండా ఉంటాయి.

# మేకప్ నుంచి మీ చర్మాన్ని రక్షించుకోవడానికి..

మేకప్ అంటే అమ్మాయిలకు ఎంతిష్టమో స్పెషల్‌గా చెప్పనవరం లేదు. పార్టీలు, ఫంక్షన్స్ ఉన్నప్పుడైతే మేకప్ తప్పని సరి. ఇష్టంతోనే కాదు.. కొందరు వృత్తిలో భాగంగానూ రోజూ మేకప్ వేసుకోవలసి ఉంటుంది. రోజూ మేకప్ వేసుకుంటే.. అది చర్మంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. మేకప్ ఉత్పత్తుల్లో కెమికల్స్ కారణంగా చర్మం దెబ్బతింటుంది. మేకప్ కారణంగా చర్మం పొడిబారడం, మొటిమలు, వృద్ధాప్య ఛాయలు త్వరగా రావడం వంటి సమస్యలు ఎదురవుతూ ఉంటాయి. ప్రీ, పోస్ట్ మేకప్ తీసుకుంటే.. మేకప్ నుంచి చర్మాన్ని రక్షించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. చర్మాన్ని మేకప్ నుంచి రక్షించుకోవడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

సరైన బేస్ ఎంచుకోండి.. మీ రు మేకప్ వేసుకునేముందు, చర్మానికి సరైన బేస్ అప్లై చేయడం చాలా ముఖ్యం. పగటిపూట.. ఫౌండేషన్,క్రీమ్‌ను ధరించే ముందు ప్రైమర్ లాంటి ముగింపుని ఇచ్చే మాయిశ్చరైజర్‌లు, సన్‌స్క్రీన్‌లు అప్లై చేసుకోవడం చాలా ముఖ్యం. సాయంత్రం పూట మేకప్ వేసుకుంటుంటే.. నీటి ఆధారిత మాయిశ్చరైజర్‌లను ఉపయోగించి చర్మాన్ని హైడ్రేట్ చేయడం ముఖ్యం, దాని తర్వాత.. మేకప్ ఎక్కుసేపు ఉండటానికి.. జెల్ ఆధారిత ప్రైమర్‌ను అప్లై చేయండి.

హానికరమైన పదార్థాలకు దూరంగా ఉండండి.. మేకప్ ఉత్పత్తులకు రంగు, సువాసన ఇవ్వడానికి వాటిలో విషపూరితమైన కెమికల్స్ వాడే అవకాశం ఉంది. ఈ కెమికల్స్ మీ చర్మానికి హాని చేస్తాయి. మీ మేకప్ ఉత్పత్తులలో హానికరమైన కెమికల్స్ లేకుండా జాగ్రత్తపడండి. పారాబెన్స్, ఫార్మాల్డిహైడ్, పాదరసం, థాలేట్స్, సీసం, సమ్మేళనాలు ఎండోక్రైన్ వ్యవస్థలు, సంతానోత్పత్తికి అంతరాయం కలిగిస్తాయి. ఈ కెమికల్స్ కారణంగా.. క్యాన్సర్ ముప్పు కూడా పెరుగుతుంది. మీరు సాధ్యమైనంత వరకు సహజ ఉత్పత్తులు వాడటానికి ప్రయత్నించండి. మీ చర్మానికి మాత్రమే కాకుండా మీ ఆరోగ్యానికి కూడా సురక్షితమైన మేకప్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం.

మేకప్ బ్రష్‌లను శుభ్రం చేయండి.. మేకప్ అప్లై చేయడానికి ఉపయోగించే బ్రష్‌లు, స్పాంజ్‌లు, అప్లికేటర్‌లను శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మీ మేకప్ బ్రష్‌లను యాంటిసెప్టిక్ లిక్విడ్ సబ్బుతో డీప్ క్లీన్ చేయాలి. బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్ ఉపయోగించి స్పాంజ్‌లను శుభ్రం చేసుకోవాలి. స్పాంజ్‌లను బ్యూటీ బ్లెండర్ క్లెన్సర్‌తో శుభ్రం చేసుకోవచ్చు. ఇవి స్పాంజ్‌ల నుంచి కన్సీలర్, ఫౌండేషన్ మరకలను తొలగిస్తుంది. ప్రతిరోజూ మేకప్ వేసుకునే వారు.. వారానికి రెండుసార్లు మేకప్ బ్లష్‌లను శుభ్రం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. బ్రష్‌లు, స్పాంజ్‌లను




ఆరబెట్టడానికి హెయిర్‌డ్రైర్‌ను ఉపయోగించవచ్చు.

మేకప్ శుభ్రంగా రిమూవ్ చేయండి.. మేకప్‌ను సరిగ్గా రిమూవ్ చేయకపోతే.. చర్మ సమస్యలు ఎదురవుతాయి. మేకప్ తొలగించుకునే క్రమంలో రిమూవర్ ఉపయోగించినా.. గట్టిగా రుద్దుతూ మరీ శుభ్రం చేసుకుంటారు కొంతమంది. అయితే ఇలా చేయడం వల్ల చర్మం డ్యామేజ్ అయ్యే ప్రమాదమే ఎక్కువ అంటున్నారు నిపుణులు. అందుకే నెమ్మదిగా తొలగించుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో చర్మానికి జిడ్డుగా అతుక్కుపోయిన మేకప్‌ను ముందుగా కరిగించాల్సి ఉంటుంది. ఇందుకోసం మేకప్‌ను తొలగించే క్లెన్సర్లు బయట దొరుకుతాయి. ఒక కాటన్ ప్యాడ్‌పై ఈ రిమూవర్‌ను వేసి ముఖమంతా అప్లై చేయాలి. కాస్త ఎక్కువగా మేకప్ వేసిన భాగంలో ఈ కాటన్‌ని కొన్ని సెకన్ల పాటు అలాగే ఉంచాలి. ఇలా చేయడం వల్ల మేకప్ కరిగిపోతుంది. అప్పుడు తొలగించడం సులభమవుతుంది. ఆ తర్వాత.. ఒక టీస్పూన్ కొబ్బరినూనెను చేతుల్లోకి తీసుకొని ముఖానికి, మెడకు బాగా పట్టించి 2-3 నిమిషాల తర్వాత కాటన్ ప్యాడ్లతో తుడిచేసుకుంటే సరి. లిప్‌స్టిక్‌ను సైతం కొబ్బరినూనెతో ఇలాగే తొలగించుకోవచ్చు.

తేమనందించండి.. కొన్ని రకాల మేకప్ రిమూవర్స్ చర్మంలోని సహజసిద్ధమైన నూనెల్ని తొలగిస్తాయి. తద్వారా చర్మం పొడిబారిపోతుంది. ఇలాంటప్పుడు మేకప్ తొలగించుకొని, ముఖం శుభ్రం చేసుకున్న తర్వాత చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం తప్పనిసరి. ఇక పెదాలకు లిప్‌బామ్, కళ్లకు ఐ క్రీమ్.. వంటివీ ఆయా భాగాల్ని తేమగా ఉంచేందుకు తోడ్పడతాయి.

# వండిన తర్వాత మాత్రమే తినాలి..








పచ్చి కూరగాయలు తింటే.. ఆరోగ్యానికి మంచిదా..? ఉడకబెట్టిన కూరగాయలు తింటే.. మంచిదా? అనే ప్రశ్న చాలామందికి ఉంటుంది. చాలామంది పచ్చికూరగాయల్లో పోషకాలు ఎక్కువగా ఉంటాయనే ఉద్దేశంతో.. పచ్చికూరగాయలు తింటే ఆరోగ్యానికి మేలు జరుగుతుందనే ఉద్దేశంతో ఉంటారు. కొన్ని కూరగాయలు వండితే.. వాటిలోని పోషకాలు తగ్గుతాయి. అయితే, కొన్ని కూరగాయలు ఉడికిస్తే.. అవి ఆరోగ్యంగా మారతాయి. వాస్తవానికి, అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం, వండిన ఆహారంతో కూడిన ఆరోగ్యకరమైన డైట్ అనుసరించే వ్యక్తులు పచ్చి ఆహారాన్ని అనుసరించే వారి కంటే ఎక్కువ పోషకాలను గ్రహించారు. కొన్ని ఆహార పదార్థాలు కచ్చితంగా ఉడకబెట్టి తినాలని నిపుణులు అంటున్నారు. పాలకూర.. పాలకూర పోషకాల స్టోర్ హౌస్ అని చెప్పొచ్చు. పాలకూరలో దాదాపు 13 రకాల యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి క్యాన్సర్ ముప్పు నుంచి రక్షిస్తాయి. పాలకూరలో ఆక్సాలిక్ యాసిడ్ కూడా ఉంటుంది, ఇది ఐరన్, కాల్షియం శోషణను అడ్డుకుంటుంది. ఆక్సాలిక్ యాసిడ్ అధిక ఉష్ణోగ్రతల వద్ద విచ్ఛిన్నమవుతుంది, ఇది పోషకాల శోషణను సులభతరం చేస్తుంది. పాలకూర పచ్చిగా తినడం కంటే.. ఉడకబెట్టి తినడమే మంచిది.

చిలగడదుంప.. హార్వర్డ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ప్రకారం, చిలగడదుంపలను ఉడకబెట్టడం వల్ల బీటా-కెరోటిన్ స్థాయిలు ఎక్కువవుతాయి. అంతేకాదు, దీనిలోని పోషకాలు శరీరం మరింత సమర్థవంతంగా గ్రహించుకుంటుంది. అందుకే చిలగడదుంపను ఉడకబెట్టి తింటేనే మంచిదని నిపుణులు అంటున్నారు.

పుట్టగొడుగులు.. పుట్టగొడుగులలో ఎర్గోథియోనిన్ అనే యాంటీఆక్సిడెంట్ సమృద్ధిగా ఉంటుంది. ఇది పుట్టగొడుగులు ఉడికించినప్పుడు విడుదల అవుతుంది. ఈ యాంటీఆక్సిడెంట్లు "ఫ్రీ రాడికల్స్" విచ్ఛిన్నం చేయడంలో సహాయపడతాయి, ఆక్సీకరణ ఒత్తిడి నుంచి శరీర కణాలను రక్షిస్తుంది. గ్రీన్ బీన్స్‌లో లెక్టిన్లు ఉంటాయి, ఇది వివిధ జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. వీటిని ఉడికిస్తే.. లెక్టిన్‌లు న్యూట్రల్ అవ్వడమే కాదు.. త్వరగా జీర్ణం అవుతాయి, యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మెరుగుపడుతుంది, రుచి కూడా పెరుగుతుంది న్యూట్రిషన్ రీసెర్చ్ జర్నల్‌లో ప్రచురించిన ఒక అధ్యయనం ప్రకారం.. వంకాయను ఉడికిస్తే.. దానిలో పోషకాలు బైల్ యాసిడ్‌లతో కలిసి బంధించబడతాయి. లివర్ కొలెస్ట్రాల్‌ను మరింత సులభంగా విచ్ఛిన్నం చేస్తుంది.

# బియ్యంపిండిని ఇలా అప్లై చేస్తే ఫేస్ గ్లాసీ స్కిన్‌లా మెరుస్తుంది..







పాలు.. ఇవి ఆరోగ్యానికి మాత్రమే మంచిదని చాలా మంది అనుకుంటారు. అయితే, పాలని వాడడం వల్ల అందం కూడా మెరుగవుతుంది. అందులో ముఖ్యంగా బియ్యపిండి. ఈ రెండింటిని కలిపి రాస్తే ఫేస్ క్లీన్ అయి మంచి గ్లో వస్తుంది. అంతే కాకుండా గ్లాసీ స్కిన్ మీ సొంతమవుతుంది. మరి ఈ రెండింటితో కలిపి ఫేస్ మాస్క్‌ని రెడీ చేసుకోవచ్చు.

బియ్యం పిండి.. కొరియన్ స్కిన్ కేర్‌లో రైస్, రైస్ ఫ్లోర్ చాలా ముఖ్యం. ఈ రైస్ పౌడర్‌ని సరైన విధంగా రాస్తే స్కిన్ మెరుస్తుంది. బియ్యం పిండిలో అమినో యాసిడ్స్ ఉంటాయి. ఇవి చర్మంలో తేమని అలానే ఉంచుతుంది. బియ్యం పిండిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇవన్నీ కూడా స్కిన్ ఇన్ఫెక్షన్‌ని దూరం చేస్తుంది. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ కణాల డ్యామేజ్‌ని దూరం చేస్తాయి. ఇది ముడతలని తగ్గిస్తుంది.

పాలు.. పాలలో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవి చర్మ ఆరోగ్యాన్ని మెరుగ్గా చేస్తాయి. పాలు మంచి హైడ్రేటర్. చర్మాన్ని హైడ్రేట్‌గా ఉంచుతాయి. చర్మం పొడిబారినట్లు అనిపిస్తే ముఖానికి పాలు రాయాలి. పాలలో యాంటీ ఆక్సిడెంట్స్ చర్మంపై ముడతలు, వయస్సు తాలుకూ మచ్చల్ని తగ్గిస్తాయి. పాలలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉన్నాయి. ఇది స్కిన్ ఇన్ఫెక్షన్స్‌ని దూరం చేస్తాయి. పాలలోని యాంటీ ఆక్సిడెంట్స్ సూర్యుని నుంచి వచ్చే హానికర యూవీ కిరణాల నుండి చర్మాన్ని కాపాడుకోవచ్చు. మొటిమలు వంటి చర్మ సమస్యల్ని దూరం చేస్తాయి.

మాస్క్ ఎలా చేయాలంటే.. ఈ మాస్క్ ఎలా చేయాలంటే ముందుగా గ్లాసు పాలు తీసుకోండి. ఫ్యాట్ మిల్క్ అయితే మంచిది. ఆ తర్వాత ఓ గిన్నెలో మూడు టీ స్పూన్ల బియ్యపిండి వేసి సరిపడా పాలు వేసి వేడి చేయాలి. ఇది చక్కగా క్రీమ్ అయ్యే వరకూ అలానే ఉంచండి. కలుపుతూనే ఉండాలి. అడుగంట కుండా చూసుకోండి. ఇప్పుడు ముఖాన్ని క్లీన్ చేసి ముఖానికి అప్లై చేయాలి. 15 నిమిషాల తర్వాత క్లీన్ చేయాలి. ఇలా చేయడం వల్ల మచ్చలు తగ్గి చర్మాన్ని గ్లాసీ స్కిన్ ఉండేలా చేస్తుంది. అయితే, మీకు ఏదైనా అలర్జీ ఉంటే ముందుగా స్కిన్ స్పెషలిస్ట్‌ని కలిసి సలహా అడగాలి. అదే విధంగా మీరు ప్యాచ్ టెస్ట్ చేశాకే ఈ ప్యాక్ ట్రై చేయడం మంచిది. మీకు ఓకే అనుకుంటే ప్యాక్ అప్లై చేసి క్లీన్ చేయండి.

# పిల్లల్ని ఇలా చదివిస్తే ఫుల్ మార్కులొస్తాయి..





చాలా మంది పేరెంట్స్ పిల్లలు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని ఆరాటపడతారు. అందుకోసం పిల్లల్ని ఇంట్లో చదివిస్తారు. ఇంట్లో పిల్లలు బాగా చదివినా పిల్లలకి పరీక్షల్లో ఎక్కువ మార్కులు రావు. దాంతో పిల్లలకి పరీక్షలంటే పెద్దలే ఎక్కువగా భయపడతారు. ఎగ్జామ్స్ డేట్ వచ్చినప్పట్నుంచి ఎగ్జామ్స్, రిజల్ట్స్ టైమ్ వరకూ వారు పడే టెన్షన్ అంత ఇంత కాదు. అలాంటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే కచ్చితంగా పిల్లలు ఎగ్జామ్స్‌లో ఎక్కువ మార్కులు తెచ్చుకుంటారు.

క్రమశిక్షణ.. పిల్లలు మార్కులు తెచ్చుకోవాలంటే బాగా చదివితే సరిపోదు. పిల్లలకి క్రమశిక్షణ ఉండేలా చూసుకోవాలి. అది వారి బ్రెయిన్‌పై కూడా ఎఫెక్ట్ చూపిస్తుంది. దీని వల్ల వారి జ్ఞాపకశక్తిని మెరుగ్గా చేస్తుంది. అదే విధంగా, ప్రతి పనికి ఓ టైమ్పెట్టండి. చదవడానికి ఓ టైమ్, తినడానికి ఓ టైమ్ ఆడుకోవడం, నిద్రపోవడం, ఇలా ప్రతి పనికి ఓ పని పెట్టండి. దీని వల్ల వారు నేర్చుకున్న ప్రతి ఒక్క పనిని కచ్చితంగా గుర్తుపెట్టుకుంటారు.

గోల్.. పిల్లలకి చిన్నతనం నుంచి మంచి లక్ష్యాలు ఉండేలా చూసుకోండి. వారి అభిరుచి ఏంటో తెలుసుకుని వారు ఏమనుకోవాలనుకుంటున్నారో కనుక్కుని అందుకు తగ్గట్లుగా వారు ఎదిగేలా మీరు వారిని ట్రెయిన్ చేయండి. ఆయా రంగాల్లో ఎక్స్‌పర్ట్స్ గురించి చెప్పడం, వారి గోల్స్ రీచ్ అవ్వడానికి ఏమేం చేశారో తెలియజేయాలి. దీని వల్ల వారికి ముందు నుంచే సరైన అవగాహన ఉంటుంది

టైమ్.. టైమ్ కూడా చాలా ముఖ్యం. మనం ఎంత బాగా టైమ్‌ని వాడితే రిజల్ట్ అంత బావుంటుంది. అంతే కానీ, ఎక్కువసేపు చదివితే ఎక్కువగా మార్కులు వస్తాయని అనుకోవద్దు. కచ్చితంగా వారికి మధ్యమధ్యలో బ్రేక్ ఇవ్వాలి. వారికి కొంత సమయం చదవాలి. కొద్దిసేపు బ్రేక్ తీసుకోండని చెప్పండి. ఈ లోపు వారు ఏమేం చదువుకోవాలో ముందుగానే ఓ టైమ్‌ని ప్రిపేర్ చేసుకుంటారు...

మంచి వాతావరణం.. పిల్లలు మంచి ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా చూడండి. వారు చదువుకునేటప్పుడు ఎలాంటి శబ్దాలు, గొడవలు లేకుండా చూడండి. దీంతో వీరు ఏకాగ్రత కోల్పోకుండా చదువుకుంటారు. పిల్లలు చదివేటప్పుడు ఎక్కువ సౌండ్ లేకుండా చూడండి.

షార్ట్ కట్స్.. నేటి కాలంలో ఇంటర్నెట్‌లో షార్ట్‌కట్స్ గురించి చెబుతున్నారు. ఇది ముందుగా మీరు తెలుసుకుని ఈజీగా వారు అర్థమయ్యే విధంగా షార్ట్ కట్స్ ఉపయోగించేలా చూడండి. దీంతో వారు త్వరగా మర్చిపోరు. పరీక్షల్లో కూడా మార్కులు ఎక్కువగా వస్తాయి.

# పెరుగులో కలిపి తింటే బెల్లీ ఫ్యాట్ తగ్గుతుందట..





పెరుగులో ఈ పొడి కలిపి తింటే బెల్లీ ఫ్యాట్, బరువు తగ్గుతుందట.. పెరుగు ఆరోగ్యానికి చాలా మంచిది. రెగ్యులర్‌గా వీటిని తినడం వల్ల చాలా సమస్యలు దూరమవుతాయి. అయితే, పెరుగు తినడం వల్ల బెల్లీ ఫ్యాట్‌ని కూడా తగ్గించుకోవచ్చు. బరువు కూడా తగ్గుతారు. దానికోసం పెరుగులో జీలకర్ర కలిపి తింటే చాలా మంచి బెనిఫిట్స్ ఉంటాయని చెబుతున్నారు నిపుణులు. అసలు ఇది ఎలా పనిచేస్తుందో చూద్దాం.

పెరుగు, జీలకర్ర.. పెరుగు, జీలకర్రని ప్రతి ఒక్కరూ ఇళ్ళల్లో వాడతారు. ఇవి రెండూ ఆరోగ్యానికి మంచివే. పెరుగులో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుంది. ఈ కొవ్వుని బరువు తగ్గడానికి చాలా మంచిది. జీలకర్రలో జీవక్రియలో బలంగా చేసి ఫ్యాట్‌ని తగ్గిస్తుంది. అందుకే జీలకర్ర నీరు తాగడం మంచిది. పెరుగు, జీలకర్రని కలిపితే అందులోని పోషకాలు రెంట్టింపు అవుతాయి. అందుకే కొద్దిగా పెరుగులో కొద్దిగా జీలకర్ర వేయాలి. దీనిని అలా అయినా వేయొచ్చు. లేదా పొడిలా చేసి వేయాలి. రెండు వేర్వేరు తినడం కంటే రెండింటిని కలిపి తింటే చాలా వరకూ బరువు తగ్గుతారని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అధ్యయనంలో తేలింది. పెరుగులో జీలకర్రని కలిపితే ఫ్యాట్ ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ తగ్గుతుంది. కొలెస్ట్రాల్‌ని పెంచే ట్రైగ్లిజరైడ్స్‌ని తగ్గించడంలో కూడా ఇది మంచిది. ఇది డయాబెటిస్‌ని తగ్గిస్తుంది. వీటి కారణంగానే బరువు పెరుగుతారు. కాబట్టి, పెరుగు జీలకర్ర వీటిని తగ్గిస్తాయి.

జీర్ణక్రియ.. ఈ రెండింటిని కలిపి తింటే జీర్ణ సమస్యలకు కూడా దూరమవుతాయి. పెరుగు మంచి బ్యాక్టీరియాని పెంచుతుంది. ఈ రెండూ గ్యాస్ అసిడిటీ సమస్యల నుంచి బయటపడేందుకు హెల్ప్ చేస్తాయి. పెరుగు జీర్ణమవ్వడానికి కొంత సమయం పడుతుంది. అందుకే రాత్రుళ్ళు పెరుగు తినకుండా ఉండడం మంచిదని ఆయుర్వేదం చెబుతుంది. అయితే, ఇందులో జీలకర్ర కలిపి తింటే త్వరగా జీర్ణమవుతుంది. ముఖ్యంగా జీలకర్ర పొడిని కలిపి తింటే మంచిది.



# ప్రేమలు బ్యూటీకి క్రేజీ ఆఫర్

సూర్య, వెంకీ అట్లూరి కాంబోలో సినిమా ఫిక్స్ అయిందన్న సంగతి తెలిసిందే. రెట్రో టైంలోనే అధికారికంగా ఈ విషయాన్ని ప్రకటించారు. ఇక ఇప్పుడు సైలెంట్‌గా పూజా కార్యక్రమాలు కూడా జరిగాయి. ఈ కార్యక్రమంలో హీరోయిన్ మమితా బైజు, మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ పాల్గొన్నారు. ఇక ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ త్వరలోనే స్టార్ట్ కానుంది. ఇక ఈ మూవీని నాగవంశీ నిర్మిస్తున్నాడు.

సూర్య, వెంకీ అట్లూరి మూవీ పూజా కార్యక్రమాలు సోమవారం నాడు ఘనంగా జరిగాయి. రెట్రో మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా ఈ ప్రాజెక్ట్ గురించి లీక్ చేశారు. స్టేజ్ మీద సూర్య, వెంకీ అట్లూరి, నాగవంశీ ముందు హింట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇక ఈ మూవీ కోసం నాగవంశీ రెట్రో తెలుగు హక్కుల్ని తీసుకున్నాడట. కానీ రెట్రో వల్ల నాగవంశీకి చాలానే నష్టం వాటిల్లిందని సమాచారం. ఆ మొత్తాన్ని ఇందులో కవర్ చేసేలానే ఉన్నాడు నాగవంశీ.


సూర్య 46 పూజా కార్యక్రమాల్లో హీరోయిన్ మమితా బైజు, మ్యూజిక్ డైరెక్టర్ జీవీ ప్రకాష్ మెరిశారు. ప్రేమలు తరువాత మమితకు మంచి ఆఫర్లు వస్తున్నాయి. ఆల్రెడీ విజయ్‌తో జన నాయగన్ చేస్తోంది. ఇప్పుడు సూర్యతో మూవీని ఓకే చేసుకుంది. ఇక తెలుగులోనూ ఈ క్రేజీ బ్యూటీకి మరిన్ని ఆఫర్లు వస్తున్నట్టుగా కనిపిస్తోంది.

రీసెంట్‌గానే ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్ మూవీలో వింత లుక్‌లో మమిత కనిపించిన సంగతి తెలిసిందే. వెంకీ అట్లూరితో వాతి (సార్), లక్కీ భాస్కర్ వంటి బ్లాక్ బస్టర్ల తరువాత మళ్లీ మూడో ప్రాజెక్ట్ చేస్తున్నాను అని జీవీ ప్రకాష్ ట్వీట్ వేశాడు. ఇక సూర్య మూవీకి సంగీతాన్ని అందించబోతోన్నాను అంటూ జీవీ ప్రకాష్ మురిసిపోయాడు. ప్రస్తుతం వెంకీ అట్లూరి మంచి ఫాంలో ఉన్న సంగతి తెలిసిందే. అయితే వెంకీ అట్లూరి తెలుగు హీరోలతో ఎందుకు సినిమాలు చేయడం లేదు? ప్రతీ సారి పక్క భాషలకు చెందిన హీరోలతోనే సినిమాలు చేస్తున్నాడు? అని అంతా అనుకుంటున్నారు.

వాతి (సార్) సినిమా అటు తమిళం, ఇటు తెలుగులోనూ బ్లాక్ బస్టర్ హిట్ అయింది. లక్కీ భాస్కర్ అయితే తెలుగులో మంచి విజయాన్ని నమోదు చేసింది. కానీ ఇతర భాషల్లో అంతగా క్లిక్ కాలేదనిపిస్తుంది. మరి ఇప్పుడు సూర్యతో చేస్తున్న ఈ మూవీ ద్విభాష చిత్రమని సమాచారం. దీన్ని వెంకీ అట్లూరి ఎలా హ్యాండిల్ చేస్తాడో చూడాలి. ఇక ఇందులో మమిత కారెక్టర్ ఎలా ఉంటుందో చూడాలి. అసలే ఆమెకు యూత్‌లో మంచి క్రేజ్, ఫాలోయింగ్ ఉందన్న సంగతి తెలిసిందే.



# విజయ్ దేవరకొండ వదులుకున్న సూపర్‌హిట్ సినిమాలేవో తెలుసా?



టాలెంట్‌తో పాటు అదృష్టం కూడా సినీ పరిశ్రమలో కీలకం. కొన్నాళ్లుగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తోన్న విజయ్ దేవరకొండ గతంలో కొన్ని సూపర్ హిట్ సినిమాలు వదులుకున్నాడు. 'భీష్మ', 'ఇస్మార్ట్ శంకర్', 'ఉప్పెన', 'ఆర్ఎక్స్ 100' వంటి హిట్ సినిమాల్లో మొదట ఆయన్నే అనుకోగా కొన్ని కారణాల వల్ల చేయలేదు. తర్వాత ఈ ప్రాజెక్ట్స్ ఇతర హీరోల చేతికి వెళ్లి బ్లాక్‌బస్టర్లు అయ్యాయి. 'భీష్మ'లో నితిన్, 'ఇస్మార్ట్ శంకర్'లో రామ్, 'ఉప్పెన'లో వైష్ణవ్ తేజ్, 'ఆర్ఎక్స్ 100'లో కార్తికేయ నటించి సూపర్‌హిట్లు అందుకున్నారు. సినీ పరిశ్రమలో రాణించాలంటే టాలెంట్‌తో పాటు అదృష్టమూ కలిసి రావాలంటారు పెద్దలు. అలా కొందరు తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంటే.. మరికొందరికి మాత్రం ఎన్ని సినిమాలు చేసినా హిట్టు మొహమే చూడటమే కష్టంగా మారిపోతుంటుంది. అయితే కొందరు తారలు బిజీ షెడ్యూల్ కారణంగానో, లేక స్క్రిప్ట్ నచ్చకో రిజెక్ట్ చేసిన సినిమాలు వేరే వాళ్లు చేసి హిట్టు కొట్టిన సందర్భాలు కోకొల్లలు.

అలా యూత్‌లో ఎంతో క్రేజ్ తెచ్చుకున్న రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ కూడా చాలా సినిమాలు వదులుకున్నాడు. అయితే అవన్నీ మంచి హిట్ సాధించడం విశేషం. వెంకీ కుడుముల డైరెక్షన్లో నితిన్, రష్మిక మందానా జంటగా తెరకెక్కిన చిత్రం 'భీష్మ. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ మూవీ నితిన్ కెరీర్లోనే బిగ్గెస్ట్ హిట్లతో ఒకటిగా నిలిచింది. ఆర్గానిక్ ఫార్మింగ్ నేపథ్యంలో సాగే ఈ కథని వెంకీ కుడుముల ముందుగా విజయ్‌కి చెబితే.. ఏవో కారణాలు చెప్పి రిజెక్ట్ చేశాడట. దీంతో వెంకీ ఈ కథని నితిన్‌కి చెప్పడం ఆయన వెంటనే గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. ఈ మూవీ రిజల్ట్ చూశాక దాన్ని వదులుకున్నందుకు విజయ్ దేవరకొండ కచ్చితంగా బాధపడే ఉంటాడు.

విజయ్ దేవరకొండ, పూరీ జగన్నాథ్ కాంబినేషన్లో ఎన్నో అంచనాలతో వచ్చిన 'లైగర్' మూవీ డిజాస్టర్ అయిన సంగతి తెలిసిందే. అయితే దానికంటే ముందే వీరి కాంబో సెట్ కావాల్సి ఉన్నా కొన్ని కారణాలతో వెనక్కి వెళ్లిపోయింది. రామ్ పోతినేని, పూరీ కాంబినేషన్లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఎంత హిట్ అయిందో అందరికీ తెలుసు. అయితే ఈ కథని ముందుగా విజయ్ దేవరకొండకి వినిపిస్తే ఏవేవో అనుమానాలు వ్యక్తం చేస్తూ చేయనని చెప్పాడట. దీంతో ఆ కథ రామ్ దగ్గరికి వెళ్లడం, ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టడం జరిగిపోయాయి.

మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా, సానా బుచ్చిబాబు డైరెక్షన్లో వచ్చిన 'ఉప్పెన' బ్లాక్‌బస్టర్ టాక్‌తో యూత్‌ని ఎంతగానో ఆకట్టుకుంది. డీఎస్పీ మ్యూజిక్ ఈ మూవీని నెక్ట్స్ లెవల్‌కి తీసుకెళ్లింది. అయితే అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న సమయంలోనే బుచ్చిబాబు... విజయ్ దేవరకొండని దృష్టిలో పెట్టుకుని ఈ కథ రాసుకున్నాడట. అయితే తనకు డైరెక్టర్‌గా ఛాన్స్ వచ్చేసరికి విజయ్ రేంజ్ మారిపోవడంతో ఆ కథ నప్పదని అనుకున్నాడట. ఆ తర్వాత సుకుమార్ ద్వారా మెగా ఫ్యామిలీని సంప్రదించి వైష్ణవ్ తేజ్‌తో సినిమా తీసి సూపర్‌హిట్ కొట్టాడు.

# 'కబాలి' నటితో విశాల్ పెళ్లి..?



కోలీవుడ్ హీరో విశాల్ పెళ్లిపై చాలాకాలంగా ఊహాగానాలు వస్తూనే ఉన్నాయి. గతంలో వరలక్ష్మి శరత్‌కుమార్‌తో ఆయన ప్రేమ వ్యవహారం నడుపుతున్నారని, ఇద్దరూ పెళ్లి పీటలెక్కబోతున్నారని వార్తలు వచ్చేవి. ఆ తర్వాత అవి నిజం కావని తేలిపోయింది. వరలక్ష్మి గతేడాది తన స్నేహితుడు, వ్యాపారవేత్త అయిన నికోలయ్ సచ్‌దేవ్‌ని వివాహం చేసుకుంది. ఆ తర్వాత విశాల్ పలువురు హీరోయిన్లతో ప్రేమాయణం నడుపుతున్నాడని పుకార్లు వచ్చినా ఏదీ నిర్ధారణ కాలేదు. తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించిన అభిరామిని ఆయన పెళ్లి చేసుకోబోతున్నారని సోషల్‌మీడియాలో ప్రచారం జరిగేది. అయితే గత నెలలో సన్నీ వర్మ అనే వ్యక్తితో ఆమె ఏడడుగులు వేయడంతో ఆ ప్రచారానికి తెరపడింది.

47 ఏళ్ల విశాల్ ఇటీవలే 'మదగజరాజా'తో హిట్టు కొట్టిన సంగతి తెలిసిందే. నడిగర్ సంఘానికి భవనం నిర్మించేవరకు తాను పెళ్లి చేసుకోనని గతంలో శపథం చేసిన విశాల్ ఆ ప్రయత్నంలోనే ఇన్నాళ్లూ తలమునకలై ఉన్నాయి. ఆ భవన నిర్మాణం చివరి దశకు చేరుకోవడంతో ఇటీవలే పెళ్లి గురించి మీడియా ప్రతినిధులు ఆయన్ని అడిగారు. దీనికి విశాల్ స్పందిస్తూ.. 'నా జీవిత భాగస్వామి అయ్యే వ్యక్తిని కనుగొన్నా.. త్వరలో అన్ని వివరాలు వెల్లడిస్తా' అని తెలిపారు. దీంతో విశాల్ ప్రేమ వివాహానికి సిద్ధమయ్యారని అందరూ అనుకున్నారు. అయితే తాజాగా జరుగుతోన్న ప్రచారం ప్రకారం. ఆయన 'కబాలి' నటి సాయి ధన్సికతో పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో వీళ్లిద్దరు పెళ్లి చేసుకోవడం ఖాయమని కోలీవుడ్ కోడై కూస్తోంది.

సాయి ధన్సికతో విశాల్ వివాహం వార్త నిజమేనని తన సన్నిహితులు కూడా చెబుతున్నట్లు వార్తలొస్తున్నాయి. ఈ వార్తలకు మరింత ఆజ్యం పోసేలా ఓ ఘటన జరగబోతోంది. సాయి ధన్సిక నటించిన 'యోగి దా' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ త్వరలో జరగబోతుండగా.. దానికి విశాల్ చీఫ్ గెస్ట్‌గా హాజరుకానున్నారట. ఆ ఈవెంటలోనే విశాల్ తన పెళ్లిపై ప్రకటన చేసే అవకాశం ఉందంటున్నారు. సాయి ధన్సిక, విశాల్ కొంతకాలంగా గాఢంగా ప్రేమించుకుంటున్నారని, త్వరలోనే వీరు ఎంగేజ్‌మెంట్ చేసుకుని నాలుగు నెలల్లో వివాహ బంధంలోకి అడుగు పెట్టబోతున్నారని కోలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. దీనిపై అటు సాయి ధన్సిక... ఇటు విశాల్ క్లారిటీ ఇస్తే గానీ ఈ వార్తలకు ఫుల్‌స్టాప్ పడేలా లేదు.

'కబాలి' చిత్రంలో రజినీకాంత్ కూతురిగా నటించి మెప్పించిన సాయి ధన్సిక తమిళంలో బిజీ అయిపోయింది. దీంతో ఆమె కొంతకాలంగా తీరిక లేకుండా సినిమాలు చేస్తోంది. తెలుగులో షికారు, అంతిమ తీర్పు, దక్షిణ సినిమాల్లో నటించింది.



# పూనమ్‌కి ఆరోగ్య సమస్యలు..

పూనమ్ కౌర్ ప్రస్తుతం ఏపీ సీఎంతో భేటీ అయిన ఫోటోలు నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. ఇక చంద్రబాబు నాయుడికి ప్రత్యేకంగా ఓ బహుమతిని కూడా ఇచ్చింది పూనమ్ కౌర్. ఈ క్రమంలో పూనమ్ కౌర్ తన హెల్త్ గురించి చెప్పింది. ప్రస్తుతం తన ఆరోగ్యం ఏమీ బాగా లేదని వివరించింది. తనకు వచ్చిన సమస్య గురించి చెప్పింది. ఫుడ్ ఎలర్జీ వచ్చిందని పూనమ్ చెప్పుకొచ్చింది.

పూనమ్ కౌర్ ఎప్పుడు ఏ ట్వీట్ వేసినా కూడా కాంట్రవర్సీకి దారి తీస్తూనే ఉంటుంది. ఆమె ట్వీట్‌తో చర్చలకు దారి తీస్తుంటుంది. ఇక తాజాగా ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుని ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో కలిసింది పూనమ్ కౌర్. ఏపీ సీఎంకు ఓ అరుదైన బహుమతిని అందించింది. ఇక ఈ ఈవెంట్‌లో పాల్గొనేకంటే ముందు ఆమె ఆరోగ్యం ఏమీ బాగా లేదంట. ఫుడ్ ఎలర్జీతో బాధపడుతూ ఉందట. అంతే కాకుండా ఫైబ్రోమయాల్జియా అనే వ్యాధితో ఇబ్బందుల్ని ఎదుర్కొంటోందట.

పూనమ్ కౌర్ ఈ మేరకు తన ఆరోగ్య సమస్యల్ని చెబుతూ వేసిన ట్వీట్ వైరల్ అవుతోంది. ఇక ఆమెకు నెటిజన్లు రకరకాల సలహాలు ఇస్తున్నారు. మంచి ఆర్గానిక్ ఫుడ్ తినండి.. హిల్ స్టేషన్స్‌కు వెళ్లండి.. ధ్యానం చేయండి.. మెంటల్ హెల్త్‌ని కేర్ చేయండి అంటూ ఇలా సలహాలు ఇస్తూ ట్వీట్లు వేస్తున్నారు. ఇక తన ఆరోగ్య సమస్యల వల్లే అలా శరీరం ఉబ్బుతోందని, అందుకే అలా కనిపిస్తున్నాను అంటూ పూనమ్ చెప్పుకొచ్చింది.

ఇక పూనమ్ కౌర్ ఈ మధ్య పవన్ కళ్యాణ్ మీద పరోక్షంగా ట్వీట్లు వేస్తున్నట్టుగా కనిపిస్తోంది. ఆపరేషన్ సింధూర్ టైంలో, పవన్ కళ్యాణ్ ప్రెస్ మీట్ల మీద పూనమ్ కౌర్ పరోక్షంగా స్పందించినట్టు అనిపించింది. పూనమ్ కౌర్ ఎప్పుడూ త్రివిక్రమ్, పవన్ కళ్యాణ్‌ల మీద సైటర్లు వేసినట్టుగా ట్వీట్లు వదులుతుంటుంది. గురూజీ అంటూ, త్రివిక్రమ్ అంటూ పేర్లు పెడుతూనే ట్వీట్లు వేస్తుంటోంది పూనమ్ కౌర్.

ఇక పూనమ్ కౌర్ ఇష్యూ ఏంటి? అసలు తనకు వచ్చిన నష్టం, కలిగిన బాధ ఏంటన్నది ఇంత వరకు ఎవ్వరికీ క్లియర్‌గా తెలీదు. 'మా'లో కంప్లైంట్ ఇస్తే చర్యలు తీసుకుంటామని టీం చెబుతుంది. ఆల్రెడీ ఫిర్యాదు చేశానని పూనమ్ కౌర్ అంటుంది. కేవలం ట్విట్టర్‌లో ఫేమస్ అవ్వడానికి ట్వీట్లు వేస్తే సరిపోదని శివ బాలాజీ, నిర్మాత చిట్టి బాబు వంటి వారు కౌంటర్లు వేస్తుంటారు. మరి అసలు పూనమ్ కౌర్ ఎందుకు ఇలా చేస్తుంటుంది? తన సమస్య ఏంటి? అన్నది ఎప్పుడు చెబుతుందో చూడాలి.

# 'వీరమల్లు'కు కొత్త తలనొప్పి...



ఒకేపని పూర్తి కాకుండా వాయిదాలు పడుతూ ఉంటే దండయాత్ర చేస్తున్నారంటూ సెటైర్లు వేయడం కామనే. ఇప్పుడు 'హరిహర వీరమల్లు' సినిమాకి సంబంధించి దండయాత్ర అనే పదం కరెక్ట్ సరిపోతుందేమో. ఎందుకంటే ఐదేళ్ల క్రితం ప్రారంభమైన ఈ సినిమా 2022లోనే విడుదల కావాల్సి ఉంది. కర్ణుడి చావుకి వంద కారణాలు అన్నట్లు 'వీరమల్లు' రిలీజ్ కాకుండా ఎన్నో కారణాలు, సందర్భాలు అలా క్రియేట్ అవుతూ వస్తున్నాయి. అన్నీ సక్రమంగా జరిగితే 202లో సంక్రాంతికే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేది. అయితే సినిమా ఆలస్యం కావడం, డైరెక్టర్ క్రిష్ తప్పుకోవడం, దర్శకత్వ బాధ్యతలు జ్యోతికృష్ణ చేపట్టడం పరిణామాలు యూనిట్‌ని డిస్టర్బ్ చేశాయి.

ఈ తర్వాత పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో బిజీ కావడంతో ఈ మూవీ వాయిదాలు పడుతూ వస్తోంది. అలా 2022, ఏప్రిల్ 29, 2022 అక్టోబర్ 5, 2023, మార్చి 30, అదే ఏడాది దసరాకి రిలీజ్ చేస్తామని చెప్పినా సాధ్యం కాలేదు. ఆ తర్వాత 2024లో సమ్మర్‌కి రిలీజ్ అని హడావుడి చేశారు. 2025 సంక్రాంతికి వస్తున్నాం అని చెప్పినా వాయిదా పడింది. ఆ తర్వాత మార్చి 28 అని ప్రచారం చేసినా మళ్లీ వాయిదా పడి చివరికి మే 9న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ అఫీషియల్‌గా ప్రకటించారు. చివరికి ఆ డేట్ కూడా వాయిదా పడుతూ జూన్ 12న రిలీజ్‌కు సిద్ధమయ్యాడు వీరమల్లు. అయితే తాజాగా జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే జూన్ 12న అయినా 'హరిహర వీరమల్లు' రిలీజ్ అవుతుందా అని ఇండస్ట్రీ వర్గాలు అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. థియేటర్ల సమస్యలపై ఆదివారం ఫిల్మ్ ఛాంబర్లో నిర్మాతలతో జరిగిన సమావేశంలో ఎగ్జిబిటర్లు సంచలన నిర్ణయం తీసుకున్నారు. అద్దె ప్రాతిపదికన థియేటర్లను నడిపించలేమని.. పర్సెంటీజీ రూపంలో అయితేనే రన్ చేస్తామంటూ థియేటర్ల బంద్‌కు పిలుపునిచ్చారు. జూన్ 1 నుంచి తెలుగు రాష్ట్రాల్లోని అన్ని థియేటర్లు మూసివేస్తామని ప్రకటించారు. ఈ పరిణామాలతో 'హరిహర వీరమల్లు' వాయిదా పడొచ్చని ప్రచారం జరుగుతోంది. ఈ నెల 30న 'భైరవం' సినిమా రిలీజ్ అవుతుండగా.. జూన్‌లో థగ్‌లైఫ్, కన్నప్ప, కుబేర వంటి భారీ సినిమాలు రిలీజ్ అవుతున్నాయి.

# నటుడు మాస్టర్ భరత్ ఇంట్లో విషాదం



మాస్టర్ భరత్‌కు మాతృ వియోగం కలిగింది. ఆదివారం రాత్రి మాస్టర్ భరత్ తల్లి కమల హాసిని కన్నుమూశారు. గుండెపోటుతో ఆమె మరణించినట్టుగా తెలుస్తోంది. ఇక నేడు చెన్నైలోనే అంత్య క్రియలు జరగనున్నాయి. భరత్‌కు టాలీవుడ్ ప్రముఖులు సంతాపాన్ని ప్రకటిస్తున్నారు. ప్రస్తుతం భరత్ తన తల్లిని కోల్పోయిన దు:ఖంలో ఉన్నాడని ఆ ఫోటోలు చూస్తేనే తెలుస్తోంది. టాలీవుడ్ నటుడు, చైల్డ్ ఆర్టిస్ట్ మాస్టర్ భరత్‌కు మాతృ వియోగం కలిగింది. భరత్ తల్లి కమలా హాసిని గుండెపోటుతో ఆదివారం (మే 18) నాడు కన్నుమూశారు. చెన్నైలో రాత్రి 8 గంటల ప్రాంతంలో ఆమె తుది శ్వాస విడిచారు. ప్రస్తుతం భరత్ ఇంటికి సెలెబ్రిటీలు, బంధు మిత్రులు అంతా చేరుకుంటున్నారు. అమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, భరత్‌కు ఆ దేవుడు మరింత శక్తిని ప్రసాదించాలని అంతా కోరుకుంటున్నారు. ప్రస్తుతం భరత్ చెన్నైలోనే ఉంటున్న సంగతి తెలిసిందే.

మాస్టర్ భరత్ కామెడీ సీన్లు, భరత్ యాక్టింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. చిన్నప్పుడు భరత్ చేసిన కామెడీ సీన్లు ఇప్పటికీ, ఎప్పటికీ నిలిచిపోతాయి. ఇక పెద్దయ్యాక భరత్ కామెడీ చేసినా జనాలు అంతగా రిసీవ్ చేసుకోలేదు. అందుకే పెద్దయ్యాక భరత్‌కు అంతగా ఆఫర్లు రావడం లేదు. చిన్నప్పుడు బూరెల్లాంటి బుగ్గలతో ఉండటం, ఆ కామెడీ అందరికీ నచ్చడంతో ఆఫర్లు వచ్చాయి. ఇప్పుడు భరత్ తల్లిని పోగొట్టుకుని పుట్టెడు దు:ఖంలో ఉన్నాడు. మరి దీని నుంచి త్వరగా బయటకు వచ్చి మళ్లీ షూటింగ్స్ అంటూ బిజీ అవుతాడేమో చూడాలి. భరత్‌కు టాలీవుడ్ మేకర్లు మళ్లీ ఒకప్పటిలా మంచి కామెడీ రోల్స్ రాయాలని అంతా కోరుకుంటున్నారు.



# ఘట్టమనేని వారసుడిని హీరోగా లాంచ్ చేస్తున్న Rx100 డైరెక్టర్

ఘట్టమనేని కుటుంబం నుండి మరో వారసుడు టాలీవుడ్‌లోకి అడుగు పెట్టడానికి సిద్ధమవుతున్నాడు. దివంగత కృష్ణ మనవడు, రమేష్ బాబు తనయుడు జయ కృష్ణ త్వరలోనే హీరోగా పరిచయం కానున్నాడని సమాచారం. మహేష్ బాబు సపోర్టుతో.. Rx 100 ఫేమ్ అజయ్ భూపతి ఈ బాధ్యతను తీసుకున్నట్లు తెలుస్తోంది. వైజయంతి మూవీస్ బ్యానర్ ద్వారా అశ్విని దత్ లాంచ్ చేయనున్నారని వార్తలు వస్తున్నాయి. ఈ వార్తతో సూపర్ స్టార్ అభిమానులు ఎంతో ఆనందంగా ఉన్నారు. తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో ఘట్టమనేని కుటుంబానికి ప్రత్యేకమైన స్థానం ఉంది. దివంగత నటశేఖర కృష్ణ ఐదు దశాబ్దాలకు పైగా సినీ రంగానికి తన సేవలు అందించారు. ఆయన బాటలో ఇద్దరు కుమారులు మహేష్ బాబు, రమేష్ బాబు తెరంగేట్రం చేసారు. రెండో కూతురు మంజులతో పాటుగా చిన్నల్లుడు సుధీర్ బాబు కూడా ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చారు. ఇప్పటికే కృష్ణ మనవడు అశోక్ గల్లా హీరోగా లాంచ్ అయ్యాడు. మహేష్ తనయుడు గౌతమ్ చైల్డ్ ఆర్టిస్టుగా పరిచయమయ్యాడు. ఈ క్రమంలో ఇప్పుడు ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో హీరో తెలుగు తెరకు పరిచయం కాబోతున్నాడు.

కృష్ణ పెద్ద కుమారుడు రమేష్ బాబు తనయుడు జయ కృష్ణ టాలీవుడ్ లో హీరోగా ఎంట్రీ ఇవ్వడానికి రెడీ అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చదువు పూర్తి చేసుకుని, సినిమాల మీద ఆసక్తితో నటనలో శిక్షణ తీసుకున్నాడు. ఆ మధ్య ఓ ఫోటో షూట్ కూడా చేసాడు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,